



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ




తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ

# ఉపకారం

బొమ్మలు చూసి కథ చెప్పండి.

1


2



3


4


బొమ్మల ఆధారంగా వాక్యాలు రాయండి.

కింది బొమ్మలు చూడండి. వీటికి సంబంధించిన పొడుపు కథలు ఏవో చెప్పండి.

జవాబును ☐ లో రాయండి.



పొద్దున్నే నిద్రలేస్తాడు
పగలంతా ఉరుకుతాడు
రాత్రయితే నిద్రపోతాడు
ఎవరది? ఎవరది?





ఆకాశంలో అంబు
అంబులో చెంబు
చెంబులో పాలు
ఏమిటది? ఏమిటది?

నేలను నాకుతుంది
మూలన కూర్చుంటుంది
ఏమిటది? ఏమిటది?





అమ్మ అంటే కలుస్తాయి
అయ్య అంటే కలువవు
ఏమిటవి? ఏమిటవి?

SCERT TELANGANA

# తేనెపలుకులు - 4

## తెలుగు వాచకం (ఇతర మాధ్యమాలవారి కోసం)

## నాలుగో తరగతి

### సంపాదకమండలి

**డా॥ నందిని సిధారెడ్డి,** పూర్వ అధ్యక్షులు, తెలంగాణ సాహిత్య అకాడమీ, హైదరాబాద్.

**శ్రీ దేశపతి శ్రీనివాస్,** ప్రత్యేకాధికారి, ముఖ్యమంత్రి కార్యాలయం, హైదరాబాద్, తెలంగాణ.

**ఆచార్య బన్న అయిలయ్య** ప్రధానాచార్యులు, యూనివర్సిటి ఆర్ట్స్ & సైన్స్ కళాశాల, కాకతీయ విశ్వవిద్యాలయం, వరంగల్.

**డా॥ దహగాం సాంబమూర్తి,** విశ్రాంత ప్రధానాచార్యులు, ప్రభుత్వ ఉపాధ్యాయ విద్యాకళాశాల, వరంగల్.

### సమన్వయం, విషయనిపుణులు

**శ్రీమతి తహసీన్ సుల్తానా,**
ప్రొఫెసర్,
భాషావిభాగం, ఎస్.సి.ఇ.ఆర్.టి.,
హైదరాబాద్, తెలంగాణ.

**శ్రీ సువర్ణ వినాయక్,**
ప్రధానోపాధ్యాయుడు, తెలుగు కో-ఆర్డినేటర్,
ఎస్.సి.ఇ.ఆర్.టి.,
తెలంగాణ.

**చిత్రాలు : బి. కిషోర్ కుమార్,** ఉపాధ్యాయుడు, ఊట్కూరు, నిడమనూరు (మం.), నల్లగొండ జిల్లా.

### పాఠ్యపుస్తక ప్రచురణ సమితి

**శ్రీమతి ఎ. శ్రీదేవసేన,** ఐ.ఎ.ఎస్.,
సంచాలకులు,
పాఠశాల విద్యాశాఖ,
తెలంగాణ.

**శ్రీమతి ఎం. రాధారెడ్డి**
సంచాలకులు,
రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ,
తెలంగాణ, హైదరాబాద్.

**శ్రీ ఎస్. శ్రీనివాసాచారి**
సంచాలకులు,
ప్రభుత్వ పాఠ్యపుస్తక ముద్రణాలయం,
తెలంగాణ, హైదరాబాద్.

SCERT TELANGANA

విద్యవల్ల ఎదగాలి
వినయంతో మెలగాలి

చట్టాలను గౌరవించాలి
హక్కులను పొందాలి

"నా తెలంగాణ కోటి రత్నాల వీణ"

**తెలంగాణ ప్రభుత్వ ప్రచురణ, హైదరాబాద్**

© Government of Telangana, Hyderabad.

*New Edition*
*First Published 2021*

**All rights reserved**

No part of this publication may be reproduced, stored in a retrieval system, or transmitted, in any form or by any means without the prior permission in writing of the publisher, nor be otherwise circulated in any form of binding or cover other than that in which it is published and without a similar condition including this condition being imposed on the subsequent purchaser.

The copy right holder of this book is the Director of School Education, Hyderabad, Telangana.

This Book has been printed on 70 G.S.M. Maplitho
Title Page 200 G.S.M. White Art Card

**తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22**

*Printed in India*
at the Telangana Govt.Text Book Press,
Mint Compound, Hyderabad,
Telangana.

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

# ముందుమాట

తెలంగాణలో తెలుగు మాతృభాషగా కలిగినవారితోపాటు ఉర్దూ, కన్నడం, మరాఠి, బెంగాలీ, తమిళంతో పాటు గిరిజన భాషలు మాతృభాషగాగల వారు నివసిస్తున్నారు. వీరందరూ తెలుగును నేర్చుకోవాలనే ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం తెలుగును తప్పనిసరి బోధనాంశంగా నేర్పాలని 2018 మార్చిలో చట్టాన్ని చేసింది. 2018-19 విద్యా సంవత్సరం నుండి రాష్ట్రంలోని అన్ని పాఠశాలల్లో తెలుగును విధిగా బోధించడం కోసం ఇతర మాధ్యమాలకు చెందిన, ఇతర మాతృభాషల విద్యార్థుల కోసం సరళమైన తెలుగువాచకాలను ప్రభుత్వం పక్షాన రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణా సంస్థ తెలుగు వాచకాలను దశలవారీగా రూపొందిస్తున్నది. ఈ నిర్ణయాల అమలులో భాగంగా 2018-19 విద్యా సంవత్సరం కోసం ఒకటో తరగతికి, 2019-20 విద్యా సంవత్సరం కోసం రెండో తరగతికి 2020-21 విద్యాసంవత్సరం కోసం మూడో తరగతికి, 2021-22 విద్యాసంవత్సరం కోసం 4వ తరగతికి 'తేనె పలుకులు-4' ను రూపొందించింది.

ప్రాథమిక స్థాయిలో పిల్లలు వారి వారి మాతృభాషా సామర్థ్యాలతో పాఠశాలల్లోకి ప్రవేశిస్తున్నారు. వీరికి మొదట తెలుగు భాషను పరిచయం చేయాలి, అనగా భాషను విని అర్థం చేసుకోవడం, మాట్లాడడం, ఆ తదుపరి చదువడం నేర్పి, రాయడం నేర్పాల్సి ఉంటుంది. 3వ తరగంతి వరకు వీటిని పెంపొందించే విధంగా వాచకాలను రూపొందించింది. దీనికి కొనసాగింపుగా 4వ తరగతి వాచకాన్ని రూపొందించింది. వాచకంలో మొత్తం 10 పాఠాలు ఉన్నాయి. వీటిలో మొదటి మూడు పాఠాలు పునశ్చరణ కోసం ఉద్దేశించినవి. వీటిని అభ్యాసంచేయడం ద్వారా విద్యార్థులు చదువడం, రాయడం చేయగలుగుతారు. వీటితోపాటు మిగతా పాఠాలను పర్యావరణం, నైతిక విలువలు, దేశభక్తి, సమయస్ఫూర్తి, దర్శనీయ స్థలం, హాస్యం, శ్రమసౌందర్యం, పిల్లల స్వభావం, సృజనాత్మకత అనే ఇతివృత్తాల ఆధారంగా రూపొందించింది. ఇవి గేయం, పద్యం, వ్యాసం, కథ, గేయకథ, సంభాషణ మొదలగు ప్రక్రియల్లో ఉన్నాయి. ప్రతి పాఠం చివర భాషాసామర్థ్యాలకు అనుగుణంగా అభ్యాసాలు ఉన్నాయి.

నాలుగో తరగతి పూర్తయ్యేసరికి విద్యార్థులు సాధించాల్సిన సామర్థ్యాలు, అభ్యసన ఫలితాల జాబితా ఈ వాచకం మొదట ఉంది. ఇది ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మార్గదర్శిగా ఉంటుంది. ఉపాధ్యాయులు ఈ వాచకాన్ని అర్థవంతంగా, సమర్థంగా ఉపయోగించడానికి వీలుగా 'ఉపాధ్యాయులకు సూచనలు' ఉన్నాయి. నాలుగో తరగతి పిల్లలు సంవత్సరాంతానికి తెలుగును విని అర్థం చేసుకోవడం, చదువడం, రాయడం చేయగలగాలి. గేయాలు, పొడుపు కథలు, చిన్న కథలు మొదలగువాటిని చదివి అర్థంచేసుకోగలగాలి. తెలిసిన వాటి గురించి సొంతంగా రాయగలగాలి. వీటిని సాధించడానికి ప్రతి పాఠంలోను వినడం, మాట్లాడడం, చదువడం, రాయడం, పదజాలం, భాషను గురించి తెలుసుకొందాం, సృజనాత్మకత అనే పేర్లతో అభ్యాసాలు ఉన్నాయి.

మాతృభాషను బోధించుటంకన్నా పిల్లలకు ద్వితీయభాష నేర్పడంలో ఉపాధ్యాయుల బాధ్యత మరింత ఎక్కువ. కాబట్టి తప్పనిసరిగా పిల్లలచేత విరివిగా మాట్లాడిస్తూ, అవసరమైన బోధనాభ్యసన సామగ్రిని వినియోగించి వీలైనంతమేరకు వాళ్ల మాతృభాషతో అన్వయిస్తూ అర్థమయ్యేట్లు, స్వేచ్ఛగా మాట్లాడుటకు తెలుగు భాషావాతావరణాన్ని కల్పించాలి. అందుబాటులోని బాలసాహిత్యాన్ని పిల్లలచేత చదివించాలి.

ఈ పాఠ్యపుస్తక రూపకల్పనలో పాల్గొన్న సంపాదకమండలి సభ్యులకు ధన్యవాదాలు. దీని రూపకల్పనలో విషయనిపుణులుగా సేవలందించిన భాషావిభాగ సభ్యులకు, పాల్గొన్న ఉపాధ్యాయులు, చిత్రకారులు, డి.టి.పి., లేఔట్ చేసిన వారికి అభినందనలు. ఈ పాఠ్యపుస్తకం భవిష్యత్తు అభ్యసనానికి అవసరమైన సామర్థ్యాలను పెంపొందించడానికి తోడ్పడుతుందని ఆశిస్తున్నాం.

తేది : 30-04-2021

స్థలం : హైదరాబాద్.

సంచాలకులు

రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ, తెలంగాణ, హైదరాబాద్.

SCERT TELANGANA

# ఉపాధ్యాయులకు సూచనలు

- ఈ వాచకాన్ని సమర్థంగా వినియోగించడానికి **"ముందుమాట, పాఠ్యపుస్తకం ద్వారా సాధించాల్సిన సామర్థ్యాలను"** తప్పనిసరిగా చదవాలి.
- వర్ణమాల, గుణింతాలు, ఒత్తులు, వాక్యనిర్మాణం వంటి వాటి పునశ్చరణ కోసం ప్రారంభంలోని 3 పాఠాలలో అభ్యాసాలున్నాయి. వాటిని తప్పకుండా విద్యార్థులతో చేయించాలి. మొదటి మూడు పాఠాలు పూర్తయ్యేసరికి విద్యార్థులందరూ తప్పనిసరిగా చదువడం, రాయడం చేయగలుగుతారు.
- ప్రతీ పాఠం చిత్రంతో ప్రారంభమవుతుంది. సూక్తితో ముగుస్తుంది. ప్రతి పాఠానికి సగటున 15 పీరియళ్ళు అవసరమవుతాయి.
- పాఠం ప్రారంభంలోని 'కింది బొమ్మను చూడండి, మాట్లాడండి, విద్యార్థులకు సూచనల్లో ఇచ్చిన అర్థసంగ్రహణ కృత్యాల'కు కలిపి రెండు పీరియళ్ళను వినియోగించుకోవాలి.
- పాఠ్యాంశ విషయంపై చర్చించి అవగాహన కల్పించడానికి పాఠంలోని విషయం నిడివిని బట్టి 2 నుండి 3 పీరియళ్ళ వరకు కేటాయించుకోవాలి. పాఠంలోని విషయం పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించడానికి చర్చాపద్ధతి, ప్రశ్నోత్తర పద్ధతి, కథాకథనం, ప్రదర్శనా పద్ధతి, నాటకీకరణ వంటి పద్ధతులను ఆయాపాఠాల స్వభావాన్నిబట్టి ఉపయోగించాలి.
- **'ఇవిచేయండి'**లో ఇచ్చిన అభ్యాసాలకు మిగతా పీరియళ్ళను వినియోగించాలి. వీటిని విద్యార్థులే సొంతంగా చేసేలా చూడాలి.
- వీటి సాధనవల్ల విద్యార్థులలో భాషా సామర్థ్యాలు పెంపొందుతాయి.
- ఉపాధ్యాయులు వార్షిక, పాఠ్య ప్రణాళికలు రూపొందించుకోవాలి. అన్ని పాఠాలను దృష్టిలో పెట్టుకొని వార్షిక ప్రణాళికను, ఒక్కో పాఠం కోసం పాఠ్య ప్రణాళికను రాసుకోవాలి.
- వార్షిక ప్రణాళికలో కింది అంశాలుంటాయి.

1) తరగతి 2) సబ్జెక్టు 3) అవసరమైన పీరియళ్ళ సంఖ్య

4) విద్యాసంవత్సరం పూర్తయ్యేసరికి సాధించాల్సిన సామర్థ్యాలు-అభ్యసన ఫలితాలు

5) మాసాలవారీగా పాఠాల విభజన

| మాసం పేరు | బోధించే పాఠం | అవసరమైన కాలాంశాలు | అవసరమైన వనరులు / సామగ్రి | నిర్వహించాల్సిన కార్యక్రమాలు / సి.సి.ఇ. |
|---|---|---|---|---|
| | | | | |

6) ఉపాధ్యాయుడి ప్రతిస్పందనలు 7) ప్రధానోపాధ్యాయుని సలహాలు, సూచనలు

- ఒక పాఠాన్ని దృష్టిలో పెట్టుకుని పాఠ్యప్రణాళికను కింది విధంగా రూపొందించుకోవాలి.

1) పాఠం పేరు 2) అవసరమైన పీరియళ్ళ సంఖ్య 3) పాఠం ద్వారా సాధించాల్సిన సామర్థ్యాలు

4) పీరియళ్ళ వారీగా విభజన

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధన వ్యూహం | సామగ్రి / వివరాలు | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| | | | | |

5) ఉపాధ్యాయుడి తయారీ, అదనపు సమాచారసేకరణ 6) ఉపాధ్యాయుడి ప్రతిస్పందనలు

- ప్రతి పీరియడ్‌లో భాషాబోధనను కింది సోపానాల ప్రకారం నిర్వహించాలి. అవి-

**I. ఉపోద్ఘాతం** : పలకరింపు, ఉన్ముఖీకరణ, శీర్షిక ప్రకటన, ఉద్దేశం, పలకరింపు లేదా పునశ్చరణ.

**II. పాఠ్యాంశబోధన చర్చ - అవగాహన** : "విద్యార్థుల బాహ్య పఠనం, ఉపాధ్యాయుల ఆదర్శ పఠనం, మౌనపఠనం, అర్థసంగ్రహణం, పాఠ్యాంశ విషయంపై చర్చ - అవగాహన, సామర్థ్యాల సాధన" లేదా "అభ్యాసాల సాధన".

**III.పిల్లల అవగాహన పరిశీలన - మూల్యాంకనం.**

- భాషాబోధనను పాఠ్యపుస్తకాలకే పరిమితం చేయరాదు. పాఠశాల గ్రంథాలయాన్ని, అంతర్జాలాన్ని (ఇంటర్నెట్), సంచికలు, వార్తాపత్రికలు, బాలసాహిత్యం వంటివి ఉపయోగించుకునేలా చూడాలి.
- పాఠశాలలో భాషాభివృద్ధికి దోహదపడే కార్యకలాపాలు, భాషామేళాలు, భాషోత్సవాలు, బాలకవిసమ్మేళనాలు, వక్తృత్వ, వ్యాసరచన పోటీలు, వార్షికోత్సవాలు వంటివి నిర్వహించాలి.

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

# రూపకల్పనలో పాల్గొన్నవారు

**సువర్ణ వినాయక్,** ప్రధానోపాధ్యాయుడు,
తెలుగు కో-ఆర్డినేటర్, ఎస్.సి.ఇ.ఆర్.టి., తెలంగాణ.

**కోట సుకన్య,** ఉపాధ్యాయిని,
ప్ర.ప్రా.పా., హమాలిబస్తీ,
ముషీరాబాద్, హైదరాబాద్.

**పురిమళ్ల సునంద,** స్కూ.అ.,
కె.వి.ఎమ్.జడ్.పి.ఎస్.ఎస్., ఆళ్ళపాడు,
బోనకల్, ఖమ్మం.

**డి. సురేఖ,** ఉపాధ్యాయిని,
ప్రా.పా., రామడుగు, కరీంనగర్ జిల్లా.

**పల్లెర్ల రామమోహనరావు,** స్కూ.అ.,
జి.ప.ఉ.పా. వేముల,
మూసాపేట, మహబూబ్‌నగర్.

**కటుకోజ్వల మనోహరాచారి,** ఎస్.ఎ.,
జి.ప.ఉ.పా., కోరుట్ల, జగిత్యాల జిల్లా

**కె.కె.వేంకటశర్మ,** టి.పి.,
జి.హెచ్.ఎస్., మొఘల్‌పుర నెం-1,
హైదరాబాద్.

**ఎస్. జ్యోతి,** టి.పి.,
జి.హెచ్.ఎస్.టి.డి. సింగ్,
బాబానగర్, హైదరాబాద్.

**సనా ఫాతిమా,** టి.పి.,
యం.ఎస్.క్రియేటివ్ పాఠశాల,
హైదరాబాద్.

**డా॥ గట్టు త్రివేణి,** భాషోపాధ్యాయిని,
యు.పి.ఎస్.-అంగరాజుపల్లె, మంచిర్యాల.

**సంబరాజు రవిప్రకాశ రావు,** ఎస్.జి.టి.,
ప్రా.పా., గోవిందాయిపల్లె తాండ,
కడ్తాల్, రంగారెడ్డి.

**పల్లి మాధవి,** టి.పి.,
భారతీయ విద్యాభవన్, జూబ్లిహిల్స్,
ఆత్మకూరి రామారావు పాఠశాల, హైదరాబాద్.

**కలకుంట్ల శ్రీలత,** ఉపాధ్యాయిని,
ప్రా.పా., ఆరేపల్లి, సుల్తానాబాద్ మండలం,
పెద్దపల్లి జిల్లా.

**గాజుల రవీందర్,** స్కూ.అ.,
జి.హెచ్.ఎస్, కార్ఖానగడ్డ, కరీంనగర్.

**ఎల్.ఎం.ప్రసాద్,** తె.ప.,
సి.పి.ఎల్. అంబర్‌పేట్, హైదరాబాద్.

**డా॥ వొజ్జల శరత్‌బాబు,** ఎస్.ఎ.,
ప్ర.ఉ.పా., రాజ్‌భవన్,
హైదరాబాద్.

**అవుసుల భానుప్రకాశ్,** స్కూ.అ.,
జి.ప.ఉ.పా., లోనికలాన్,
మునిపల్లి మండలం, సంగారెడ్డి

**చక్రవర్తుల శ్రీనివాస్,** టి.పి.,
జడ్.పి.హెచ్.ఎస్., చర్లపల్లి,
వరంగల్ రూరల్.

---

**ముఖచిత్రం, డి.టి.పి., లే ఔటు & డిజైనింగ్ : ఎస్. ప్రవీణ,** హైదరాబాద్.

SCERT TELANGANA

# వందేమాతరం

**– బంకించంద్ర ఛటర్జీ**

వందేమాతరం, వందేమాతరం
సుజలాం సుఫలాం మలయజ శీతలాం
సస్యశ్యామలాం మాతరం; వందేమాతరం
శుభ్రజ్యోత్స్నా పులకిత యామినీం
ఫుల్లకుసుమిత ద్రుమదళ శోభినీం
సుహాసినీం సుమధుర భాషిణీం
సుఖదాం వరదాం మాతరం వందేమాతరం.

# జాతీయ గీతం

**– రవీంద్రనాథ్ ఠాగూర్**

జనగణమన అధినాయక జయహే !
భారత భాగ్య విధాతా !
పంజాబ సింధ్ గుజరాత మరాఠా,
ద్రావిడ ఉత్కళ వంగా !
వింధ్య హిమాచల యమునా గంగా,
ఉచ్చల జలధి తరంగా !
తవ శుభనామే జాగే !
తవ శుభ ఆశిష మాగే !
గాహే తవ జయ గాథా !
జనగణ మంగళదాయక జయహే !
భారత భాగ్య విధాతా !
జయహే ! జయహే ! జయహే !
జయ జయ జయ జయహే !

# ప్రతిజ్ఞ

**– పైడిమర్రి వేంకట సుబ్బారావు**

భారతదేశం నా మాతృభూమి.
భారతీయులందరూ నా సహోదరులు.
నేను నా దేశాన్ని ప్రేమిస్తున్నాను.
సుసంపన్నమైన, బహువిధమైన నా దేశ వారసత్వ సంపద నాకు గర్వకారణం.
దీనికి అర్హత పొందడానికి సర్వదా నేను కృషి చేస్తాను.
నా తల్లిదండ్రుల్ని, ఉపాధ్యాయుల్ని, పెద్దలందర్ని గౌరవిస్తాను.
ప్రతివారితోను మర్యాదగా నడుచుకొంటాను.
జంతువులపట్ల దయతో ఉంటాను.
నా దేశంపట్ల, నా ప్రజలపట్ల, సేవానిరతి కలిగి ఉంటానని ప్రతిజ్ఞ చేస్తున్నాను.
వారి శ్రేయోభివృద్ధులే నా ఆనందానికి మూలం.

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

# విషయ సూచిక


| క్ర.సం. | పాఠం పేరు | ఇతివృత్తం | ప్రక్రియ | మాసం | పుట |
|---|---|---|---|---|---|
| 1 | వానాకాలం | పర్యావరణం | గేయం | జూన్ | 1 |
| 2 | బాలలం | దేశభక్తి, విలువలు | గేయం | జూలై | 13 |
| 3 | తీర్పు | సమయస్ఫూర్తి | కథ | జూలై | 28 |
| 4 | కాళేశ్వరం | దర్శనీయ స్థలం | వ్యాసం | ఆగష్టు | 43 |
| 5 | అమాయకుడు | హాస్యం | కథ | సెప్టెంబర్ | 51 |
| ✿ | ఎవరు నేను? | పర్యావరణం | గేయం | | 58 |
| 6 | అన్నం | శ్రమ సౌందర్యం | సంభాషణ | అక్టోబర్ | 59 |
| 7 | శతక పద్యాలు | నైతిక విలువలు | పద్యం | నవంబర్ | 68 |
| 8 | హనుమంతుడు | ఇతిహాసం | కథ | డిసెంబర్ | 76 |
| 9 | కోతి చదువు | పిల్లల స్వభావం | గేయ కథ | జనవరి | 84 |
| 10 | నాకే రెక్కలు వస్తే | సృజనాత్మకత | కథ | ఫిబ్రవరి | 93 |
| | పదాలు - అర్థాలు | | | | 101 |


SCERT TELANGANA

# 4వ తరగతి - సాధించాల్సిన సామర్థ్యాలు, అభ్యసన ఫలితాలు

## I. వినడం - ఆలోచించి మాట్లాడడం

- విద్యార్థులు తమకు పరిచితమైన అంశాలు, గేయాలు, పాటలు, కథలను విని అర్థం చేసుకోవాలి.
- పరిచిత అంశాలు, సన్నివేశాలకు చెందిన ప్రశ్నలకు జవాబులు చెప్పగలగాలి.
- తెలిసిన విషయాలను క్రమపద్ధతిలో వివరించగలగాలి.

## II. ధారాళంగా చదువడం - అర్థం చేసుకోవడం

- పదాలు, వాక్యాలు, పేరాలను ధారాళంగా చదువగలగాలి, అర్థం చేసుకోగలగాలి.
- వార్తాపత్రికల్లోని శీర్షికలు, తెలిసిన వార్తాంశాలు, ప్రసార మాధ్యమాల్లోని శీర్షికలను వేగంగా, ధారాళంగా చదువగలగాలి, అర్థం చేసుకోగలగాలి.
- వివిధ ప్రక్రియలు అనగా గేయం, పద్యం, సంభాషణ, కథ, వ్యాసం, గేయకథ మొదలగువాటిని చదివి అర్థం చేసుకోగలగాలి.
- అపరిచిత అంశాలను చదివి జవాబులు ఇవ్వగలగాలి.
- విషయానుగుణమైన పేరాలను గుర్తించగలగాలి, తప్పొప్పులను గుర్తించగలగాలి. గేయాలు, పాటలు మొ॥ వాటిలోని ప్రాసపదాలను గుర్తించగలగాలి.
- వార్తాపత్రికలు, మ్యాగజైన్లు, బాలసాహిత్యం వంటివాటిని చదువడం అలవాటుగా చేసుకోవాలి.

## III. సొంతంగా రాయడం

- పరిచిత విషయం గురించి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయగలగాలి.
- తెలిసిన, విన్న, చూసిన వాటి గురించి సొంతంగా 4, 5 వాక్యాలు రాయగలగాలి.
- ఇష్టాయిష్టాలు, అభిప్రాయాలను సొంతమాటల్లో వివరించగలగాలి.

## IV. పదజాలం

- పదాలకు అర్థాలు, పదాలతో సొంతవాక్యాలను రాయగలగాలి.
- సందర్భోచితంగా పదాలకు అర్థాలను గ్రహించగలగాలి, వినియోగించగలగాలి.
- భాషాక్రీడల్లో, పదజాల నిర్మాణ కృత్యాల్లో సందర్భోచిత పదాలను చెప్పగలగాలి, రాయగలగాలి.

## V. సృజనాత్మకత

- గేయాలను పొడిగించడం, చిత్రం ఆధారంగా ఊహించి సంభాషణలు రాయగలగడం, నాటకీకరణ చేయడం, సూచనలకు అనుగుణంగా నమూనాలను తయారుచేయడం, చిత్రాలు గీయడం, చిత్రం ఆధారంగా కథ రాయడం వంటివి చేయగలగాలి.

## VI. భాషను గురించి తెలుసుకుందాం

- వర్ణమాలలోని అచ్చులు, హల్లులు, ఉభయాక్షరాలు, అల్ప-మహాప్రాణాల గురించి తెలుసుకొని గుర్తించగలగాలి.
- వాక్యాలు పదాలతో, పదాలు అక్షరాలతో ఏర్పడుతాయని తెలుసుకోగలగాలి.
- నామవాచకం, సర్వనామం, క్రియల గురించి అర్థం చేసుకొని గుర్తించగలగాలి.

SCERT TELANGANA

# 1. వానాకాలం

**కింది బొమ్మను చూడండి, మాట్లాడండి.**



**ప్రశ్నలకు జవాబులు చెప్పండి**


- పై బొమ్మలో ఎవరెవరు ఉన్నారు?
- వాళ్ళు ఏం చేస్తున్నారు?
- వాన పడుతుంటే మీకు ఏమేమి చేయాలనిపిస్తుంది?



**విద్యార్థులకు సూచనలు**

- పాఠంలోని బొమ్మలు చూడండి. ఆ బొమ్మల గురించి మాట్లాడండి.
- పాఠం చదువండి. అర్థంకాని పదాల కింద గీత గీయండి.
- గీత గీసిన పదాలకు అర్థాలను మీ మిత్రులనుగాని, ఉపాధ్యాయులనుగాని అడగండి. లేదా **'పదాలు-అర్థాలు'** అనే పట్టికలో చూసి తెలుసుకోండి.

SCERT TELANGANA





చిటపట చినుకులు
టపటప రాలెను
గణ, గణ, గణ బడి
గంటలు మోగెను!

పరుగు పరుగున
ఉరికిరి పిల్లలు
జంటలు, జంటలు
చేరిరి చెరువును!

రంగు రంగుల
కాగితాలతో
చేసిరి పడవలు
వదిలిరి నీటను!

SCERT TELANGANA



చక, చక, చక, చక
కదిలెను పడవలు
కేరింతలతో
ఆడిరి పిల్లలు!

పడవల పందెం
సాగెను జోరుగ,
వానాకాలం –
పిల్లల పండుగ

*– బాలల గేయమాల*
*– గరిశకుర్తి రాజేంద్ర*

SCERT TELANGANA

# భాషాసామర్థ్యాల సాధన

## I వినడం-ఆలోచించి మాట్లాడడం

అ) గేయాన్ని రాగంతో పాడండి. అభినయం చేయండి.

ఆ) వాన ఎందుకు పడాలి?

## II ధారాళంగా చదువడం - అర్థం చేసుకోవడం

అ) గేయంలో కింది వాక్యాలను గుర్తించండి. వాటి కింద గీతగీయండి.

1) గణ, గణ, గణ బడి

2) చక, చక, చక, చక

ఆ) కింది వర్ణమాలను చూడండి. అక్షరాలను చదువండి.

అచ్చులు

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| అ | ఆ | ఇ | ఈ | ఉ | ఊ | ఋ | ౠ | ఌ | ౡ |
| ఎ | ఏ | ఐ | ఒ | ఓ | ఔ | ఁ | ం | ః | |

హల్లులు

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| క | ఖ | గ | ఘ | ఙ | | | | | |
| చ | ౘ | ఛ | జ | ౙ | ఝ | ఞ | | | |
| ట | ఠ | డ | ఢ | ణ | | | | | |
| త | థ | ద | ధ | న | | | | | |
| ప | ఫ | బ | భ | మ | | | | | |
| య | ర | ల | వ | శ | ష | స | హ | ళ | క్ష ఱ |

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

ఇ) "వానాకాలం" గేయం చదువండి. గేయంలోని వర్ణమాల అక్షరాలకు ' ◯ ' చుట్టండి. వాటిని రాయండి.

ఈ) కింది బొమ్మలను చూడండి. వాటి పేర్లు చదువండి. వీటిలోని అక్షరాలను వర్ణమాలలో గుర్తించండి.



అరక



ఆట



ఈత



ఊడ



పలక




తల




భజన



గద



జడ



శంఖం



మంచం



వల



రథం



ఫలం



ఢంక




హంస

అ

అక్షరం



దళం



తబల



ఉంగరం

SCERT TELANGANA

ఉ) కింది పదాలను చదువండి. గులాబి రంగు అక్షరాలను విడిగా పలుకండి. వాటిని వర్ణమాలలో చూపండి.

| | | | | |
|---|---|---|---|---|
| అల | కల | తబల | వరం | ఆభరణం |
| ఆయన | ఖగం | కథ | శంక | జగదంబ |
| ఇల | గడ | దండ | ఉష | మయసభ |
| ఈక | ఘనత | ధర | సంపద | జలఘటం |
| ఉమ | చరక | నగ | హరహర | ఊరవతల |
| ఊడ | ఛందం | పగ | కళ | జనకవంశం |
| ఎండ | జత | ఫలకం | క్షణం | శరపంజరం |
| ఏతం | ఝషం | బలం | ఱంపం | గజగమనం |
| ఐదవ | టంక | భవనం | అవతల | మడతమంచం |
| ఒక | మఠం | మనం | తలగడ | ఆటఆడడం |
| ఓడ | డబడబ | యవ | మకరందం | నందనవనం |
| ఔర | ఢంక | రసం | అవతరణ | ఏడవపలక |
| అంబ | కణం | లక్ష | అనవసరం | ఊయల ఊగడం |

SCERT TELANGANA

ఊ) పాఠం ఆధారంగా కింది పదాలను జతపరచండి, రాయండి.

| | |
|---|---|
| చిటపట | పడవలు |
| టపటప | మోగెను |
| ఆడిరి | చినుకులు |
| చేసిరి | రాలెను |
| చేరిరి | పిల్లలు |
| బడిగంటలు | చెరువును |

## III సొంతంగా రాయడం

అ) కింది బొమ్మలను చూడండి. వాటి పేర్లు రాయండి.




















SCERT TELANGANA

ఆ) వర్ణమాలలోని అక్షరాలతో పదాలను తయారుచేసి కింది పట్టికలో రాయండి.

| రెండు అక్షరాల పదాలు | మూడు అక్షరాల పదాలు | నాలుగు అక్షరాల పదాలు |
|---|---|---|
| | | |

SCERT TELANGANA

ఇ) కింది పట్టికలోని పదాలు చదువండి. వాటితో వీలైనన్ని వాక్యాలను రాయండి.

| | | | |
|---|---|---|---|
| | చకచక | నమలగలం | |
| | గబగబ | చదువగలం | |
| మనం | కరకర | ఉరకగలం | |
| | టకటక | నడవగలం | |
| | గజగజ | వణకగలం | |

ఈ) కింది ప్రశ్నలకు జవాబులను రాయండి.

1) చినుకులు ఎలా రాలినవి?

2) బడి గంటలు ఎలా మోగినవి?

3) పడవలను వేటితో చేసారు?

## IV సృజనాత్మకత

అ) కాగితాలతో పిల్లలు పడవలు చేశారు కదా! మీరుకూడా రంగు కాగితాలతో బొమ్మలు చేసి ప్రదర్శించండి. వాటిని ఎలా చేశారో చెప్పండి.

## V పదజాలం

అ) "చిటపట", "టపటప" ఇలాంటి మరికొన్ని పదాలను రాయండి.

SCERT TELANGANA

ఆ) కింది అక్షరాలను వరుసక్రమంలో ఎలుకతోకతో కలుపండి.



| | | |
|---|---|---|
| క | డ | జ |
| చ | ద | త |
| ట | న | గ |

ఇ) మీ మిత్రుల పేర్లను అడుగండి. వారి పేర్లలోని వర్ణమాల అక్షరాలను రాయండి.

| | | | |
|---|---|---|---|
| | | | |
| | | | |
| | | | |

పై అక్షరాలతో వీలైనన్ని పదాలను రాయండి.

ఈ) భాషా క్రీడ

- మీ మిత్రులతో కలసి కింది ఆటను ఆడండి.
- వర్ణమాల చార్టును తీసుకోండి.
- ఒకరు కళ్ళుమూసుకొని వర్ణమాల చార్టులోని ఏదైనా ఒక అక్షరాన్ని తాకాలి.
- ఆ అక్షరంతో వచ్చే పదం చెప్పాలి. చెప్పిన పదానికి 1 మార్కు.
- చెప్పిన పదం చెప్పకూడదు.
- ఇలా ఒకరి తరువాత ఒకరు వరుసగా చేయాలి.
- ఎవరు ఎక్కువ పదాలు చెప్పగలిగితే వారు గెలిచినట్టు.

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

## VI భాషను గురించి తెలుసుకుందాం

**అ) "అమల మంచి బాలిక" ....... ఇది ఒక వాక్యం.**

"అమల" – ఇది ఒక పదం.

దీంట్లో | అ | మ | ల | అక్షరాలు ఉన్నవి.

వాక్యం కొన్ని పదాలతో ఏర్పడుతుంది. పదాలు కొన్ని అక్షరాలతో ఏర్పడుతాయి. మనం పలికే ధ్వనులకు గుర్తులను ఏర్పరుచుకున్నాం. ఈ గుర్తులనే అక్షరాలు అంటాం.

ఆ అక్షరాలన్నిటిని కలిపి "వర్ణమాల" అంటున్నాం. వర్ణమాలలో 'అ' నుంచి 'ఔ' వరకు గల అక్షరాలను 'అచ్చులు' అంటారు. ఁ, ం, ః లను ఉభయాక్షరాలు అంటారు.

అ ఆ ఇ ఈ ఉ ఊ ఋ ఎ ఏ ఐ ఒ ఓ ఔ

'క' నుండి 'ఱ' వరకు గల అక్షరాలను 'హల్లులు' అంటారు.

**ఆ) కింది పదాలు చదువండి. అచ్చులతో మొదలయ్యే పదాలు, హల్లులతో మొదలయ్యే పదాలు వేరు చేసి కింది పట్టికలో రాయండి.**

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| ఒక | అర | గద | ఆట | జడ | కల | ఇల |
| ఉడుత | రమ | ఈగ | ఐదు | ఊడ | ఏనుగు | ఉలవ |
| లత | జయ | తల | ఓడ | ఇందిర | వల | నగ |
| ఔషధం | ఎలుక | గదువ | ఇగురు | బండ | చలి | తగరం |

| అచ్చులతో మొదలయ్యే పదాలు | | హల్లులతో మొదలయ్యే పదాలు | |
|---|---|---|---|
| | | | |
| | | | |
| | | | |
| | | | |
| | | | |
| | | | |
| | | | |

SCERT TELANGANA

## VII ప్రాజెక్టుపని

**ఏదైనా ఒక వానపాటను సేకరించండి. ఆ పాటలో వర్ణమాల అక్షరాలను గుర్తించండి. వాటిని రాసి ప్రదర్శించండి.**

### నేనివి చేయగలనా?

| | | |
|---|---|---|
| 1) | గేయాన్ని రాగంతో పాడగలను, అభినయం చేయగలను. | ఔను / కాదు |
| 2) | వర్ణమాలలోని అక్షరాలను, సరళపదాలను చదువగలను. | ఔను / కాదు |
| 3) | వర్ణమాల అక్షరాలను, సరళపదాలను రాయగలను. | ఔను / కాదు |
| 4) | పాఠం ఆధారంగా ప్రశ్నలకు జవాబులను రాయగలను. | ఔను / కాదు |
| 5) | టప టప, గణ గణ వంటి పదాలను రాయగలను. | ఔను / కాదు |
| 6) | అచ్చులు, హల్లులను గుర్తించగలను. | ఔను / కాదు |

SCERT TELANGANA

### మంచి మాట

పచ్చదనం ప్రకృతికి అందం.
అందుకే మొక్కలు నాటుదాం
వాటిని కాపాడుదాం.



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

# 2. బాలలం

కింది బొమ్మను చూడండి, మాట్లాడండి.



## ప్రశ్నలకు జవాబులు చెప్పండి

- పై బొమ్మలో మీకు ఏమేమి కనిపిస్తున్నాయి?
- ఎవరెవరు ఏమేం చేస్తున్నారు?
- మీరు ఎవరెవరితో ఆటలు ఆడుకుంటారు?



## విద్యార్థులకు సూచనలు

- పాఠంలోని బొమ్మలు చూడండి. ఆ బొమ్మల గురించి మాట్లాడండి.
- పాఠం చదువండి. అర్థంకాని పదాల కింద గీత గీయండి.
- గీత గీసిన పదాలకు అర్థాలను మీ మిత్రులనుగాని, ఉపాధ్యాయులనుగాని అడగండి. లేదా **'పదాలు-అర్థాలు'** అనే పట్టికలో చూసి తెలుసుకోండి.

SCERT TELANGANA

బాలలం బాలలం
చిన్ని చిన్ని బాలలం
చిట్టి చిట్టి పాపలం ॥బాలలం॥

నీతి మార్గమున నడిచే
జాతి గౌరవము నిలిపే
భావి నేతలం, నవ
భారత నిర్మాతలం ॥బాలలం॥

ఆటలందు పాటలందు
మేటితనం చూపుతాం
చదువులందు సాములందు
చతురులమై మెలగుతాం ॥బాలలం॥

మమత కలిగి సమత కలిగి
మంచితనపు కలిమి కలిగి
శాంతి కలిగి కాంతి కలిగి
సాగిపోవు బాలలం ॥బాలలం॥

*– వేముగంటి నరసింహాచార్యుల*
*వారి*
*'బాలగేయాలు'*
*నుండి సేకరణ*



SCERT TELANGANA

## భాషాసామర్థ్యాల సాధన

### I వినడం-ఆలోచించి మాట్లాడడం

అ) గేయాన్ని రాగంతో పాడండి. అభినయం చేయండి.

ఆ) ఈ గేయంలో ఎవరి గురించి ఉంది?

ఇ) మీరు కూడా బాలలే కదా! మీకు ఏమంటే ఇష్టం?

### II ధారాళంగా చదువడం - అర్థం చేసుకోవడం

**అ) కింది పదాలలో సరైన పదాన్ని గుర్తించండి.**

బలలం - బాలలం

పట - పాట

"బలలం", "పట" అనేవి సరైన పదాలు కావు.

"బాలలం" "పాట" అనేవి సరైన పదాలు.

ఈ పదాలలో మొదటి అక్షరానికి 'ా' (దీర్ఘం) గుణింతపు గుర్తును చేర్చడంవల్ల అర్థవంతమైన పదం ఏర్పడింది.

గుణింతపు గుర్తులున్న పదాలను "గుణింత పదాలు" అంటారు.

**ఆ) కింది పట్టికలో గళ్ళలోని అక్షరాలను చదువండి. వీటిని అచ్చులు అంటారు. అచ్చుల కింది గళ్ళలో వాటి గుర్తులు ఉన్నవి. వాటిని ఎలా పలుకాలో చెప్పండి.**

| అ | ఆ | ఇ | ఈ | ఉ | ఊ | ఋ |
|---|---|---|---|---|---|---|
| ✓ | ా | ి | ీ | ు | ూ | ృ |

| ఎ | ఏ | ఐ | ఒ | ఓ | ఔ |
|---|---|---|---|---|---|
| ె | ే | ై | ొ | ో | ౌ |

SCERT TELANGANA

ఇ) కింది పట్టికలోని గుణింత పదాలను చదువండి. ఏయే గుణింతాక్షరాలకు పదాలు లేవో చెప్పండి.

| గుణింతం | | పదాలు | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| తలకట్టు | ✓ | క | గ | చ | జ | ట | డ | త | ద | న |
| దీర్ఘం | ా | కాయ | గాలం | చాయ | జామ | తటాకం | డాబా | తాత | దారం | నావ |
| గుడి | ి | కిటికి | గిలక | చివర | జింక | ఒకటి | డింగరి | తిలకం | దివిటి | నిజం |
| గుడిదీర్ఘం | ీ | కీటకం | గీత | చీర | జీడి | టీకా | డీలా | తీగ | దీపం | నీడ |
| కొమ్ము | ు | కుండ | గుడి | చురుకు | రాజు | కాటు | శివుడు | తుంగ | దుంప | నుదురు |
| కొమ్ముదీర్ఘం | ూ | కూత | గూడు | చూరు | జూలు | టూరు | గూడూరు | తూము | దూడ | నూరు |
| ఎత్వం | ె | కెంపు | గెలుపు | పంచె | జెండా | టెంక | దండెం | తెలుపు | పందెం | నెల |
| ఏత్వందీర్ఘం | ే | కేక | గేదె | చేను | జేబు | టేకు | డేరా | తేలు | దేవుడు | నేల |
| ఐత్వం | ై | కైక | గైడు | చైనా | జైలు | టైరు | డైరీ | తైలం | దైవం | నైజం |
| ఒత్వం | ొ | కొడుకు | గొడుగు | చొరవ | జొ | టొ | డొంక | తొండ | దొర | నొసలు |
| ఓత్వందీర్ఘం | ో | కోట | గోడ | చోటు | జోల | టోపి | డోలు | తోట | దోస | నోరు |
| ఔత్వం | ౌ | కౌలు | గౌరి | చౌక | జౌళి | టౌను | డౌటు | తౌడు | దౌడు | నౌకరు |
| సున్న (అనుస్వారం) | ం | కంప | గంప | చందనం | జంతువు | టంకం | డంబం | తంగేడు | దండ | నంది |


SCERT TELANGANA

## పదాలు

| ప | బ | మ | య | ర | ల | వ | శ | స | హ | ళ |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| పాప | బాజా | మామ | యాగం | రామ | లాభం | వాన | శాపం | సాయం | హారం | భళా |
| పిలక | బిరడా | మిరప | హాయి | రింగు | లింగం | వింత | శిరం | సిరి | హిమం | తాళి |
| పీట | బీర | మీగడ | ఓయీ | రీలు | లీటరు | వీధి | శీతలం | సీసా | హీనం | ఖాళీ |
| పులుపు | బురద | మునగ | యువత | రుచి | లుంగి | వాయువు | శుంఠ | సురలు | హుండి | తళుకు |
| పూలు | బూర | మూత | యూరప్ | రూపం | లూటీ | మావూరు | శూలం | సూది | హూనం | ళూ |
| పెరుగు | బెరడు | మెడ | పోరు | రెండు | లెంప | వెదురు | శె | సెలవు | హెలెన్ | ళె |
| పేరు | బేరం | మేడ | యే | రేగు | లేత | వేరు | శేషం | సేరు | హేమం | కళేబరం |
| పైసలు | బైరాగి | మైదాకు | యై | రైతు | లైను | వైరం | శైలి | సైకిలు | హైరానా | ళై |
| పొగరు | బొంగరు | మొసలి | యొక | రొద | లొసుగు | వొ | శొంఠి | సొగసు | హొయలు | ళొ |
| పోరు | బోనం | మోట | యోగి | రోకలి | లోటు | పోవోయి | శోభ | సోమరి | హోరు | కాళోజి |
| పౌడరు | బౌ | మౌనం | యౌ | రౌతు | లౌకికం | వౌ | శౌరి | సౌధం | హౌరా | ళౌ |
| పంది | బండ | మందం | యంత్రం | రంగు | లంక | వంద | శంఖం | సంత | హంస | తాళం |

ఈ) కింది బొమ్మలను చూడండి. వాటి పేర్లు చదువండి. వీటిలో గుణింతాక్షరాలకు '◯' చుట్టండి.



పాప


మిరప


పీట


మునగ


దూడ


మెడ


మేక


పైరు



బొంగరం


దోమ


నౌక


గృహం

ఉ) కింది బొమ్మలను చూడండి. సరియైన పేరును గుర్తించండి. దాని కింద గీత గీయండి.

| | | | | |
|---|---|---|---|---|
|  | మందరం | మందరాం | మందారం | మాందరం |
|  | మమిడి | మామీడి | మామిడీ | మామిడి |
|  | బిరతీగ | బీరతీగ | బిరాతిగ | బిరతిగా |
|  | పావురం | పవురం | పావూరం | పావూరాం |
| 13 | పదముడు | పాదముడు | పదముడూ | పదమూడు |

SCERT TELANGANA

**ఊ) కింది పదాలను చదువండి. గేయంలో అవి ఎక్కడ ఉన్నవో గుర్తించి వాటికి ‘ ◯ ’ చుట్టండి.**

| | | | |
|---|---|---|---|
| 1) | నేతలం | 6) | గౌరవము |
| 2) | మంచితనపు | 7) | పాటలందు |
| 3) | సాగిపోవు | 8) | మెలగుతాం |
| 4) | శాంతి | 9) | చతురులమై |
| 5) | చూపుతాం | 10) | మమత |

**ఋ) గేయంలోని కింది పదాలను చదువండి. పలికినప్పుడు ఒకేలా అనిపించే (ప్రాస) పదాలను జతపరచండి, రాయండి.**

| | | | |
|---|---|---|---|
| 1) | బాలలం | పాటలందు | 1) ఉదా : నీతి – జాతి |
| 2) | నీతి | మెలగుతాం | 2) ______________ |
| 3) | ఆటలందు | పాపలం | 3) ______________ |
| 4) | చూపుతాం | జాతి | 4) ______________ |
| 5) | మమత | కాంతి | 5) ______________ |
| 6) | శాంతి | సమత | 6) ______________ |

**ఎ) కింది పదాలను చదువండి. వాటిని ఒక క్రమంలో రాస్తే గేయంలోని ఒక చరణం అవుతుంది. రాయండి.**

| | | | |
|---|---|---|---|
| భావి | నీతి | నిర్మాతలం | ______________ |
| జాతి | మార్గమున | నవ | ______________ |
| గౌరవము | నడిచే | నేతలం | ______________ |
| నిలిపే | భారత | | ______________ |

SCERT TELANGANA

## III సొంతంగా రాయడం

అ) కింది పట్టికలో గుణింతాక్షరాలను రాయండి.

| అ | ఆ | ఇ | ఈ | ఉ | ఊ | ఎ | ఏ | ఐ | ఒ | ఓ | ఔ | ం |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ✓ | ా | ి | ీ | ు | ూ | ె | ే | ై | ొ | ో | ౌ | ం |
| క | | | | | | | | | | | | |
| గ | | | | | | | | | | | | |
| చ | | | | | | | | | | | | |
| జ | | | | | | | | | | | | |
| ట | | | | | | | | | | | | |
| డ | | | | | | | | | | | | |
| త | | | | | | | | | | | | |
| ద | | | | | | | | | | | | |
| న | | | | | | | | | | | | |
| ప | | | | | | | | | | | | |
| బ | | | | | | | | | | | | |
| మ | | | | | | | | | | | | |
| య | | | | | | | | | | | | |
| ర | | | | | | | | | | | | |
| ల | | | | | | | | | | | | |
| వ | | | | | | | | | | | | |
| శ | | | | | | | | | | | | |
| ష | | | | | | | | | | | | |
| స | | | | | | | | | | | | |
| హ | | | | | | | | | | | | |
| ళ | | | | | | | | | | | | |

SCERT TELANGANA

ఆ)   కింది బొమ్మలను చూడండి. పేర్లు రాయండి.


   

 2  


ఇ)   కింది బొమ్మల ఆధారంగా వాక్యాలను రాయండి.

1)  మన దేశం

2)  మన జాతీయ పక్షి

3)  మన జాతీయ పుష్పం

4)  మన జాతీయ జంతువు

5)  మన జాతీయ ఫలం

6)  మన జాతీయ పతాకం

SCERT TELANGANA

ఈ) కింది పట్టికలో గుణింత పదాలను రాయండి.

| ా | ి | ీ | ు | ూ | ె |
|---|---|---|---|---|---|
| | | | | | |
| | | | | | |

| ే | ై | ొ | ో | ౌ | ం |
|---|---|---|---|---|---|
| | | | | | |
| | | | | | |

ఉ) కింది ప్రశ్నలకు జవాబులను రాయండి.

1) "ఆటలందు పాటలందు మేటితనం చూపుతాం" అని పాఠంలో ఉంది కదా! మరి మీరు ఏ విషయంలో గొప్పదనం ప్రదర్శిస్తారు?

2) జాతిగౌరవం ఎలా నిలుపుతారో రెండు వాక్యాలలో రాయండి.

## IV సృజనాత్మకత

అ) కింది బొమ్మను చూడండి. వారు ఏం మాట్లాడుకొంటున్నారో ఊహించి సంభాషణలు చెప్పండి.




SCERT TELANGANA

## V పదజాలం

**అ) కింద ఖాళీగా ఉన్న గళ్ళలో సరియైన గుణింతాక్షరాలు చేర్చి రాయండి.**

1) ఈ జంతువు అడవికి రాజు ___ హం

2) దీని కూత అందరినీ మేలుకొలుపుతుంది ___ డి

3) ఏనుగు ముఖంతో ఉండే దేవుడు ___ నాయ ___ డు

4) ఆకాశంలో ఉండే మామ ___ ద ___ మ

5) పంటలు పండే చోటు ___ లం

**ఆ) ఇచ్చిన ఆధారాల సహాయంతో పట్టికలోని గుణింతాక్షరాల పదాలను రాయండి.**

| | | | |
|---|---|---|---|
| గు | డి | లే | ము |
| డు | లు | జై | ర |
| గొ | వు | ది | దూ |
| ఆ | గో | రు | నూ |

1) "గోమాత" అని పిలువబడే జంతువు. ____________

2) వేలు చివరన ఉండేది. ____________

3) జింకకు మరో పేరు. ____________

4) దగ్గర కానిది. ____________

5) ఒకటి ఉంటే "గోవు". ఒకటి కన్నా ఎక్కువ ఉంటే. ____________

6) "వంద"ను ఇలా కూడా అంటారు. ____________

7) వాన నుండి మనను కాపాడుకొనుటకు ఉపయోగించేది. ____________

8) దొంగలను ఉంచే చోటు. ____________

9) పత్తిని ఇలా అంటారు. ____________

10) ఒక గుణింతం గుర్తు పేరు - ఆలయం - ____________

SCERT TELANGANA

ఇ) కింది పదాలలో వేరుగా ఉన్న పదాన్ని గుర్తించి ' ◯ ' చుట్టండి.

| | | | | |
|---|---|---|---|---|
| 1) | పావురం | చిలుక | కాకి | కోతి |
| 2) | బీరకాయ | తలకాయ | ఆనపకాయ | బెండకాయ |
| 3) | గులాబి | చామంతి | గోబి | బంతి |
| 4) | విమానం | పక్షి | తాబేలు | గాలిపటం |
| 5) | బావి | కొండ | చెరువు | నది |

ఈ) కింది పదాలలో చివరి అక్షరంతో మొదలయ్యే పదాలు రాయండి. (అంత్యాక్షరి)

ఉదా: రాము, మురుకు, కు________, ________,

________, ________, ________, ________

ఉ) కింద ఉన్న పదాలన్నీ నాలుగక్షరాల పదాలు. సూచనల ఆధారంగా మొదటి అక్షరం 'ఆ', చివరి అక్షరం 'ము' ఉండే విధంగా రాయండి.

| | | |
|---|---|---|
| 1) | మొదలు | ఆ _____ _____ ము |
| 2) | రూపము | ఆ _____ _____ ము |
| 3) | నింగి | ఆ _____ _____ ము |
| 4) | సంతోషము | ఆ _____ _____ ము |
| 5) | ఒక తెలుగు నెల | ఆ _____ _____ ము |
| 6) | భోజనము | ఆ _____ _____ ము |
| 7) | కోపము | ఆ _____ _____ ము |
| 8) | గుడి | ఆ _____ _____ ము |
| 9) | ఒక తైలము | ఆ _____ _____ ము |
| 10) | సంపాదన | ఆ _____ _____ ము |

SCERT TELANGANA

## VI భాషను గురించి తెలుసుకుందాం

అ) కింది పదాలు చదువండి.

| | | | |
|---|---|---|---|
| క | ఖ | కలం – | శంఖం |
| గ | ఘ | గంట – | ఘంటం |
| చ | ఛ | చలం – | పింఛం |
| జ | ఝ | జలం – | ఝషం |
| ట | ఠ | కటకం – | కంఠం |
| డ | ఢ | డమరు – | ఢంకా |
| త | థ | తబల – | కథ |
| ద | ధ | దయ – | ధర |
| ప | ఫ | పలక – | ఫలం |
| బ | భ | బండ – | భజన |




ఆ) పై పదాలలో గీత గీసిన అక్షరాలను పలకడంలో తేడా చెప్పండి.

**"క, గ, చ, జ, ట, డ, త, ద, ప, బ"** వంటి అక్షరాలను తేలికగా పలుకుతాం. ఇట్లా తేలికగా పలికే అక్షరాలను **"అల్ప ప్రాణాక్షరాలు"** అంటారు.

**"ఖ, ఘ, ఛ, ఝ, ఠ, ఢ, థ , ధ, ఫ, భ "** వంటి అక్షరాలను ఒత్తి పలుకుతాం. ఇట్లా పలికే వాటిని **"మహా ప్రాణాక్షరాలు"** అంటారు.

SCERT TELANGANA

ఇ) కింది వాక్యాల్లో మహా ప్రాణాక్షరాలను గుర్తించి రాయండి.

1) సాధన వల్ల పనులను సులభంగా సాధిస్తాం. ( ______, ______ )

2) పాఠంలోని కథ చదివాను. ( ______, ______ )

3) ఆషాఢ, శ్రావణ, భాద్రపద మాసాలలో వర్షాలు కురుస్తాయి. ( ______, ______ )

4) మాఘమాసంలో రథసప్తమి పండుగ వస్తుంది. ( ______, ______ )

5) భోజనం చేసిన తర్వాత ఒక ఫలం తింటే మంచిది. ( ______, ______ )

ఈ) కింది పట్టికలోని హ్రస్వ అక్షరాలను గుర్తించి, వాటికి ‘◯’ చుట్టండి.

| | | | | | |
|---|---|---|---|---|---|
| ల | కి | ను | ఆ | జూ | బూ |
| పా | స | ధ | ఐ | చీ | వ |
| హ | శ | ఈ | అ | ర | జ |
| ష | ఓ | మే | ఘ | ఊ | ఏ |
| ణ | తె | ఇ | ఔ | ధ | మా |
| ళ | పు | ఠ | దూ | భ | ట |

## VII ప్రాజెక్టుపని

మీ తరగతి గదిలోని వస్తువులన్నిటి పేర్లను తెలుగులో తెలుసుకోండి. వాటి పేర్లలోని మొదటి అక్షరపు గుణింతపు గుర్తు ఆధారంగా కింది పట్టిక పూరించండి.

| | ✓ | ా | ి | ీ | ు | ూ |
|---|---|---|---|---|---|---|
| ఉదా: | తలుపు | | కిటికి | | | |
| | | | | | | |
| | | | | | | |
| | | | | | | |

SCERT TELANGANA

| ె | ే | ై | ొ | ో | ౌ |
|---|---|---|---|---|---|
| | | | | | |
| | | | | | |
| | | | | | |
| | | | | | |

## నేనివి చేయగలనా?

1) గేయాన్ని రాగంతో పాడగలను. అభినయం చేయగలను. ఔను / కాదు

2) గుణింత పదాలు, వాక్యాలను చదువగలను. ఔను / కాదు

3) గుణింతాక్షరాలు, పదాలు, వాక్యాలు రాయగలను. ఔను / కాదు

4) బొమ్మను చూసి సంభాషణలు ఊహించి చెప్పగలను. ఔను / కాదు

5) సూచనలు అర్థం చేసుకొని పదాలు రాయగలను. ఔను / కాదు

6) అల్పప్రాణ, మహాప్రాణ, హ్రస్వ, దీర్ఘ అక్షరాలను గుర్తించగలను. ఔను / కాదు


## మంచి మాట

అన్ని జాతుల, మతముల వారు అన్నదమ్ములవలె కలిసి మెలిసి ఉండాలి.

SCERT TELANGANA

# 3. తీర్పు

**కింది బొమ్మను చూడండి, మాట్లాడండి.**



**ప్రశ్నలకు జవాబులు చెప్పండి**

✿ పై బొమ్మను చూడండి. ఏమి కనిపిస్తున్నది?

✿ పై బొమ్మలో పెద్ద గీత ఉంది కదా! దానిని తుడుపకుండా చిన్న గీతగా ఎలా మారుస్తారో ఊహించి చెప్పండి.

✿ బొమ్మలో కనిపిస్తున్న చాపను తొక్కకుండా పిల్లవాడు అవతలివైపు ఉన్న బొమ్మను ఎలా అందుకుంటాడో ఊహించి చెప్పండి.



**విద్యార్థులకు సూచనలు**

☞ పాఠంలోని బొమ్మలు చూడండి.

☞ పాఠం చదువండి. అర్థంకాని పదాల కింద గీత గీయండి.

☞ గీత గీసిన పదాలకు అర్థాలను మీ మిత్రులనుగాని, ఉపాధ్యాయులనుగాని అడగండి. లేదా **'పదాలు-అర్థాలు'** అనే పట్టికలో చూసి తెలుసుకోండి.

SCERT TELANGANA

శ్రీకృష్ణదేవరాయల వారి తోటలో బూడిద గుమ్మడికాయలు కాశాయి. కాసిన కాయలన్నిటినీ ఎవరో దొంగిలిస్తున్నారు. ఈ దొంగతనం సంగతి రాయలవారి దాకా వెళ్ళింది.

భటులు గుమ్మడికాయల దొంగ ఎవరో తెలుసుకోలేకపోయారు. తోటలో కాపలాకాస్తున్న వీరయ్య, మల్లయ్య, లింగయ్యల మీద అనుమానం వచ్చింది. వారిని నేరుగా రాయలవారి ఆస్థానానికి తీసుకొని వెళ్ళారు. ఆ కొలువులో 'వికటకవి' తెనాలి రామకృష్ణుడు కూడా ఉన్నాడు. రాయలవారు ఈ సమస్యను వికటకవికి అప్పచెప్పాడు.




SCERT TELANGANA

రామకృష్ణుడు ఆ ముగ్గురిని పిలిచాడు. మంత్రించి ఇచ్చానని చెప్పి ఒక్కొక్కరికి ఒక్కొక్క పుల్ల ఇచ్చాడు.

ఎవరు దొంగతనం చేస్తే వారికిచ్చిన పుల్ల మరుసటి రోజుకు ఒక అంగుళం పెరుగుతుందని చెప్పాడు. జాగ్రత్తగా మరునాడు ఆ పుల్లలను తీసుకొని రమ్మని చెప్పాడు.

ముగ్గురు ఇళ్ళకు వెళ్ళారు. మల్లయ్య తనకిచ్చిన పుల్ల ఎక్కడ పెరుగుతుందో అని భయపడి ఒక అంగుళం తుంచాడు.

ముగ్గురూ తమకిచ్చిన పుల్లలు తీసుకొని ఆస్థానానికి వచ్చారు. ఇద్దరి పుల్లలు అలాగే ఉన్నాయి. ఒకరి పుల్ల విరిచి ఉండడం రామకృష్ణుడు గమనించాడు. దొంగ దొరికిపోయాడు. అతడు తాను ఎలా దొరికిపోయిందీ తెలుసుకున్నాడు. సిగ్గుపడ్డాడు. క్షమాపణ వేడుకున్నాడు. రాయలవారు అతనిని మందలించి వదలివేశాడు.



SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

# భాషాసామర్థ్యాల సాధన


## I వినడం-ఆలోచించి మాట్లాడడం

అ) "తీర్పు" కథను సొంతమాటల్లో చెప్పండి.



ఆ) తెనాలి రామకృష్ణుడు పుల్ల ఇచ్చి దొంగను కనిపెట్టాడు కదా! మీరైతే ఎలా కనిపెడతారో చెప్పండి.

## II ధారాళంగా చదువడం - అర్థం చేసుకోవడం

అ) కింది బొమ్మలను చూడండి. వాటి పేర్లు చదువండి. ఒత్తు అక్షరాన్ని గుర్తించి 'గుర్తు'ను ☐ లో రాయండి.

| | | | | |
|---|---|---|---|---|
|  | - కుక్క | - క్క | - 'క' ఒత్తు | ☐ |
|  | - మగ్గం | - గ్గ | - 'గ' ఒత్తు | ☐ |
|  | - పుచ్చకాయ | - చ్చ | - 'చ' ఒత్తు | ☐ |
|  | - సజ్జ | - జ్జ | - 'జ' ఒత్తు | ☐ |
|  | - గుట్ట | - ట్ట | - 'ట' ఒత్తు | ☐ |
|  | - ఆలుగడ్డ | - డ్డ | - 'డ' ఒత్తు | ☐ |
|  | - మెత్త | - త్త | - 'త' ఒత్తు | ☐ |

SCERT TELANGANA

| | | | | |
|---|---|---|---|---|
|  | - అద్దం | - ద్ద | - 'ద' ఒత్తు | |
|  | - సున్న | - న్న | - 'న' ఒత్తు | |
|  | - కప్ప | - ప్ప | - 'ప' ఒత్తు | |
|  | - డబ్బా | - బ్బా | - 'బ' ఒత్తు | |
|  | - అమ్మ | - మ్మ | - 'మ' ఒత్తు | |
|  | - నుయ్యి | - య్యి | - 'య' ఒత్తు | |
|  | - తొర్ర | - ర్ర | - 'ర' ఒత్తు | |
|  | - పిల్లి | - ల్లి | - 'ల' ఒత్తు | |
|  | - కవ్వం | - వ్వ | - 'వ' ఒత్తు | |
|  | - బస్సు | - స్సు | - 'స' ఒత్తు | |
|  | - పెళ్ళి | - ళ్ళి | - 'ళ' ఒత్తు | |

SCERT TELANGANA

ఆ) కింది పదాలను చదువండి. గులాబి రంగులోని అక్షరాన్ని స్పష్టంగా పలుకండి.

| | | |
|---|---|---|
| అక్క | అత్త | అయ్య |
| మొగ్గ | గద్ద | అర్ర |
| మచ్చ | అన్న | పిల్ల |
| ఒజ్జ | దొప్ప | అవ్వ |
| అట్ట | దెబ్బ | లెస్స |
| బిడ్డ | బొమ్మ | కళ్ళు |

పై పదాలలోని గులాబిరంగు అక్షరాలు చూడండి. ఒక హల్లుకు అదే హల్లు ఒత్తుగా వచ్చింది కదా! ఇలాంటి అక్షరాలను 'ద్విత్వాక్షరాలు' అంటారు.

ఇ) కింది వాక్యాలను చదువండి. ఒత్తు పదాల కింద గీత గీయండి.

1) పెద్దల మాట చద్ది మూట.

2) పొద్దున్నే నిద్దుర లేవాలి.

3) అమ్మానాన్నలు దేవుళ్ళతో సమానం.

4) తడి, పొడి చెత్తను వేరు వేరు బుట్టలలో వెయ్యాలి.

5) ఇతరులతో గిల్లికజ్జాలు పెట్టుకోవద్దు.

6) నేటి చిట్టి మొక్క – రేపటి పెద్ద చెట్టు.

7) అందరు మెచ్చే పనులు చెయ్యాలి.


8) వట్టి గొప్పలు చెప్పకూడదు.

SCERT TELANGANA

ఈ) కింది బొమ్మలను చూడండి. పేర్లు చదువండి. గులాబి రంగు అక్షరాన్ని విడిగా పలుకండి. కింది పదాలలో ఒక హల్లుకు వేరే హల్లు ఒత్తుగా వచ్చింది. వీటిని 'సంయుక్తాక్షరాలు' అంటారు.

 జట్క - ట్క

 కుర్చీ - ర్చీ

 డాక్టరు - క్ట

 బస్తా - స్తా


 రాట్నం - ట్న

 బల్బు - ల్బు

 ముత్యం - త్య

 ఇడ్లీలు - డ్లీ

 దుర్గ - ర్గ

 దర్జీ - ర్జీ


 కార్డు - ర్డు

 గార్దభం - ర్ద

 దర్పణం - ర్ప

 చార్మినారు - ర్మి

 చక్రం - క్ర

 స్వాగతం - స్వా

SCERT TELANGANA

**ఉ) కింది పదాలను స్పష్టంగా చదవండి. సంయుక్తాక్షరాలను గుర్తించండి.**

| | | | |
|---|---|---|---|
| అర్క | రక్తం | నిర్మల | అర్హత |
| గూర్ఖా | పార్థుడు | కార్యం | ప్రయత్నం |
| మార్గం | మర్దనం | క్రమం | అభ్యర్థన |
| దుర్ఘటన | కట్నం | పొట్లం | ప్రభుత్వం |
| అర్చన | సర్పం | పర్వం | వాత్సల్యం |
| గర్జన | సత్ఫలం | స్పర్శ | ప్రోత్సాహం |
| తీర్పు | అక్బరు | వర్షం | చక్రం |
| కోర్టు | సందర్భం | సంవత్సరం | విశ్వం |

**ఊ) కింది జిల్లాల పేర్లు చదవండి. ద్విత్వ, సంయుక్తాక్షరాలను గుర్తించండి. వాటిని కింది పట్టికలో రాయండి.**

నాగర్‌కర్నూల్ పెద్దపల్లి జగిత్యాల సిద్ధిపేట సంగారెడ్డి
వనపర్తి నల్లగొండ నిర్మల్ ఖమ్మం హైద్రాబాద్
మేడ్చల్ మంచిర్యాల సూర్యాపేట భద్రాద్రి కొత్తగూడెం
జయశంకర్ భూపాలపల్లి రాజన్నసిరిసిల్ల వనపర్తి కుమరంభీంఆసిఫాబాద్

| ద్విత్వాక్షర పదాలు | సంయుక్తాక్షర పదాలు |
|---|---|
| | |

SCERT TELANGANA

## III సొంతంగా రాయడం

అ) కింది బొమ్మలను చూడండి. వాటి పేర్లు రాయండి.



________




________



________



________



________



________



________



________

12

________



________



________




________



________



________



________



________

SCERT TELANGANA

ఆ) మీ అమ్మ, నాన్న, బంధువుల పేర్లు రాయండి.

అమ్మ పేరు ____________ , నాన్న పేరు ____________

అమ్మమ్మ పేరు ____________ , తాతయ్య పేరు ____________

నాయనమ్మ పేరు ____________ , తాతయ్య పేరు ____________

చిన్నమ్మ పేరు ____________ , పెద్దమ్మ పేరు ____________

మేనత్త పేరు ____________ , అన్నయ్య పేరు ____________

ఇ) మీ ఇంటిలోని వస్తువుల పేర్లు రాయండి.

____________ ____________ ____________ ____________ ____________

____________ ____________ ____________ ____________ ____________

____________ ____________ ____________ ____________ ____________

____________ ____________ ____________ ____________ ____________

____________ ____________ ____________ ____________ ____________

ఈ) మీ తరగతిలోని వారి పేర్లు రాయండి.

____________ ____________ ____________ ____________

____________ ____________ ____________ ____________


SCERT TELANGANA

ఉ) కింది బొమ్మను చూడండి. దీని ఆధారంగా పదాలను రాయండి.



SCERT TELANGANA

ఊ) కింది బొమ్మను చూడండి. దీని ఆధారంగా వాక్యాలను రాయండి.



SCERT TELANGANA

**ఋ) కింది ప్రశ్నలకు జవాబులను రాయండి.**

1) భటులకు అనుమానం ఎవరిపై వచ్చింది? ఎందుకు వచ్చింది?

2) తెనాలి రామకృష్ణుడు సమస్యను విని ఏం చేశాడు?


3) దొంగ ఎలా దొరికిపోయాడు? రాయలు ఏం చేశాడు?

## IV సృజనాత్మకత

**అ) తీర్పు పాఠాన్ని నాటకీకరణ చేయండి.**

## V పదజాలం

**అ) ఆలుగడ్డలతో చేసే వంటల పేర్లు '⬭' లో రాయండి.**




**ఆ) కింది వాక్యాలలో గీత గీసిన పదానికి సరైన అర్థాన్ని రాయండి.**

1) దొండకాయలు అంగుళమంత ఉంటాయి. ______________________

2) రాజు ఆస్థానంలో మంత్రులు ఉంటారు. ______________________

3) ఇతరుల మీద చాడీలు చెప్పినందుకు మా పెద్దలు మందలించారు.

______________________

4) ఆ దారి వెంట నేరుగా వెళితే గుడి వస్తుంది. ______________________

SCERT TELANGANA

ఇ) కింది పదాల వరుసలో ఒక పదం వేరుగా ఉన్నది దానిని గుర్తించండి.

1) హైదరాబాద్, ఢిల్లీ, న్యూయార్క్, చెన్నై
2) నల్లగ, పచ్చగ, ఎర్రగ, తియ్యగ
3) హల్వ, లడ్డు, సమోస, రసగుల్ల
4) టమాట, బత్తాయి, బొప్పాయి, దానిమ్మ
5) గజ్జెలు, పాపిటబిళ్ళ, ఒడ్డాణం, గౌను

ఈ) కింద ఇచ్చిన పదాల వరుసలో తరువాత వచ్చే పదాన్ని ఊహించి రాయండి.

1) విత్తనం, మొక్క, మొగ్గ, ______
2) బస్టాండు, బస్సు, టికెట్టు, ______
3) పాలు, పెరుగు, వెన్న, ______
4) మార్కెట్, కూరగాయలు, వంట, ______

## VI భాషను గురించి తెలుసుకుందాం

అ) కింది పదాలు చదువండి. ద్విత్వాక్షరానికి '◯' చుట్టండి సంయుక్తాక్షరానికి కింద గీత గీయండి.

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 1) | పిట్ట | 2) | ఉర్దూ | 3) | పండ్లు | 4) | నాన్న |
| 5) | మిత్రుడు | 6) | సిగ్గు | 7) | బొమ్మ | 8) | తల్లి |
| 9) | మక్కలు | 10) | ఇష్టం | 11) | మామయ్య | 12) | పచ్చడి |

ఆ) కింది పేరాను చదివి, పట్టిక పూరించండి.

పైడిమర్రి వేంకట సుబ్బారావు ప్రతిజ్ఞరాశాడు. 1963లో ఆనాటి ప్రభుత్వం ప్రతిజ్ఞను అధికారికంగా పాఠ్యపుస్తకాలలో చేర్చింది. ప్రతిరోజు ప్రార్థనలో విద్యార్థులు చదివేలా ఉత్తర్వులు ఇచ్చింది. కొన్ని రోజుల తర్వాత కేంద్రప్రభుత్వం ప్రతిజ్ఞను భారతీయ భాషలలోకి అనువాదం చేయించింది. జనగణమన, వందేమాతరంలాగ ప్రతిజ్ఞకు కూడా అంత గుర్తింపు వచ్చింది.

| ద్విత్వాక్షర పదాలు | సంయుక్తాక్షర పదాలు |
|---|---|
| | |

SCERT TELANGANA

## VII ప్రాజెక్టుపని

ఏదైనా ఒక తెలుగు వార్తా పత్రికను తీసుకోండి. మొదటి పేజీలోని శీర్షికలను ఒక పేజీలో రాసి, దానిలోని ద్విత్వ, సంయుక్త పదాలను పట్టికలో రాయండి. ప్రదర్శించండి.

### నేనివి చేయగలనా?

1) తీర్పు కథను సొంతమాటల్లో చెప్పగలను. ఔను / కాదు

2) పాఠం చదివి ఇచ్చిన పదాలను ఖాళీలలో పూరించగలను. ఔను / కాదు

3) ప్రశ్నలకు జవాబులు రాయగలను. ఔను / కాదు

4) పాఠాన్ని నాటకీకరణ చేయగలను. ఔను / కాదు

5) బొమ్మలు చూసి పదాలు, వాక్యాలు రాయగలను. ఔను / కాదు

6) ద్విత్వ, సంయుక్తాక్షర పదాలు గుర్తించి రాయగలను. ఔను / కాదు

SCERT TELANGANA

### మంచి మాట

మనలోని శక్తియుక్తుల్ని మనం సమర్థంగా వెలికి తీయగలిగితే ఎంతటి పెద్ద అవరోధమైనా మన అభివృద్ధిని ఆపలేదు.



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22


# 4. కాళేశ్వరం

**కింది బొమ్మను చూడండి, మాట్లాడండి.**



**ప్రశ్నలకు జవాబులు చెప్పండి**

- బొమ్మలో ఏమేమి కనపడుతున్నాయి?
- ఇవి ఎక్కడ ఉన్నాయి?
- మీరు వీటిని ఎప్పుడైనా వెళ్ళి చూసి వచ్చారా? ఎందుకు చూడాలి?



**విద్యార్థులకు సూచనలు**

- ☞ పాఠంలోని బొమ్మలు చూడండి.
- ☞ పాఠం చదువండి. అర్థంకాని పదాల కింద గీత గీయండి.
- ☞ గీత గీసిన పదాలకు అర్థాలను మీ మిత్రులనుగాని, ఉపాధ్యాయులనుగాని అడగండి. లేదా **'పదాలు-అర్థాలు'** అనే పట్టికలో చూసి తెలుసుకోండి.

SCERT TELANGANA

తెలంగాణ సంస్కృతికి, చరిత్రకు పేరుపొందిన రాష్ట్రం. తెలంగాణ రాష్ట్రంలో ఎన్నో ప్రసిద్ధ ఆలయాలు ఉన్నాయి.

ఉమ్మడి తెలుగు రాష్ట్రాన్ని త్రిలింగ దేశం అని పిలిచేవారు. అంటే మూడు లింగాల మధ్య ఉన్న ప్రదేశం అని అర్థం. ఆ మూడు లింగాలున్న స్థలాలలో ఒకటి మన తెలంగాణ రాష్ట్రంలోని కాళేశ్వరం.

ఈ కాళేశ్వర క్షేత్రం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మహాదేవపూర్ మండల కేంద్రానికి 16 కిలోమీటర్ల దూరంలో ఉంది. గోదావరి, ప్రాణహిత నదులు ప్రవహిస్తూవచ్చి కాళేశ్వరం వద్ద సంగమిస్తాయి. అక్కడే సరస్వతి నది అంతర్వాహినిగా వాటికి కలుస్తుందని చెప్పుతారు. ఈ విధంగా ఒకేచోట మూడు నదులు కలువడాన్ని త్రివేణి సంగమం అంటారు. అందుకే కాళేశ్వరం పవిత్రమైన తీర్థంగా, క్షేత్రంగా ప్రసిద్ధిచెందింది.



కాళేశ్వరంలో ఒకే పానవట్టంపై రెండు శివలింగాలు ఉండటం ప్రత్యేకత. వీటిలో ముక్తీశ్వర లింగం మొదటిది. శివుని ఆజ్ఞతో యముడు ప్రతిష్ఠించిన మరో లింగమే కాళేశ్వరుడు. ముక్తీశ్వర లింగానికి రెండు ముక్కు రంధ్రాలు ఉన్నాయి.

ముక్తీశ్వర లింగం మీద ఎన్ని నీళ్ళుపోసినా అవి బయటకురావు. ఆ లింగంపైన రెండు రంధ్రాలు ఉంటాయి. ఆ రంధ్రాల ద్వారా నీళ్ళు త్రివేణి సంగమంలో కలుస్తాయని ప్రతీతి. ఇక్కడ మొదట కాళేశ్వరుని పూజించి ముక్తీశ్వరుని పూజించాలని చెపుతారు. ఇక్కడ పార్వతి అమ్మవారికి శుభానందాదేవి అని పేరు. అమ్మవారిని దర్శించుకుంటే అన్నీ శుభాలే కలుగుతాయని భక్తుల నమ్మకం. ఇక్కడ మహాశివరాత్రి ఉత్సవాలు చాలా ఘనంగా జరుగుతాయి. స్థానికులతో సహా మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గడ్ నుంచి భక్తులు వచ్చి స్వామిని దర్శించుకుంటారు.

SCERT TELANGANA

మన దేశంలోని ప్రసిద్ధ సరస్వతీ ఆలయాలలో కాళేశ్వరంలోని ప్రౌఢ (మహా) సరస్వతీ ఆలయం కూడా ఒకటి. ఇక్కడి సూర్యదేవాలయం కూడా చాలా ప్రసిద్ధి చెందింది. ఈ ఆలయానికి పడమటివైపు ఒక కిలోమీటర్ దూరంలో అడవిలో ఆది ముక్తీశ్వర ఆలయం ఉన్నది. ఈ గుడి దగ్గర సహజమైన విభూతిరాళ్ళు దొరుకుతాయి.



తెలంగాణ ప్రభుత్వం కాళేశ్వరం సమీపంలోని కన్నేపల్లి అనే ఊరి దగ్గర ప్రపంచంలోనే అత్యద్భుతమైన కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించింది. ఈ ప్రాజెక్టువల్ల నలభైఐదు లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుంది.



ఒకవైపు భక్తి, ఇంకొకవైపు సాంకేతిక విజ్ఞానంతో, విహార ప్రాంతంగా విలసిల్లుతున్నది కాళేశ్వరం. కాళేశ్వరం వెళ్ళడానికి కరీంనగర్, వరంగల్, హైదరాబాద్ నుండి రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ బస్సులను నడుపుతోంది. భక్తినీ, ముక్తినీ, ఆహ్లాదాన్నీ, విజ్ఞానాన్నీ, సాగునీటిని అందించే కాళేశ్వరం మన రాష్ట్రంలో ఉండటం మనకెంతో గర్వకారణం.

SCERT TELANGANA

# భాషాసామర్థ్యాల సాధన

## I వినడం-ఆలోచించి మాట్లాడడం

అ) కాళేశ్వరం క్షేత్రం గురించి సొంతమాటల్లో చెప్పండి.

ఆ) మీకు తెలిసిన ఒక పుణ్యక్షేత్రం గురించి చెప్పండి.

## II ధారాళంగా చదువడం - అర్థం చేసుకోవడం

అ) పాఠం చదువండి. కింది విషయాలు ఏ పేరాలో ఉన్నవో వివరాలు పట్టికలో రాయండి.

| విషయం | విషయం ఉన్న పేరా సంఖ్య |
|---|---|
| త్రిలింగదేశమని పిలువడానికిగల కారణం | |
| త్రివేణీ సంగమం | |
| పానవట్టం గురించి | |
| విభూతి రాళ్ళ గురించి | |
| కాళేశ్వరం ప్రాజెక్టు | |

ఆ) కింది పేరా చదువండి. ఇచ్చిన ప్రశ్నలకు జవాబులను రాయండి.

మన రాష్ట్రంలోని మరొక ప్రసిద్ధ పుణ్యక్షేత్రం వేములవాడ. ఇది రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఉన్నది. ఈ క్షేత్రంలోని దేవుడు శ్రీ రాజరాజేశ్వరస్వామి. అంతే కాకుండా అతిపురాతనమైన భీమేశ్వరాలయం, సమీపంలోనే బద్దిపోచమ్మ గుడి కూడా ఉంది. ఈ క్షేత్రంలో ఇతర మొక్కులతోపాటు, కోడె మొక్కు చెల్లించడం అనేది విశేషంగా భావిస్తారు. దేవాలయ ప్రాంగణంలో 400 ఏళ్ళనాటి మసీదు కూడా ఉంది. మతసామరస్యానికి ఇది ఒక ప్రతీక అని చెప్పుకోవచ్చు.

1) వేములవాడ క్షేత్రంలోని దేవుడు ఎవరు?

______________________________

2) మతసామరస్యానికి ప్రతీకగా నిలిచినది ఏమిటి?

______________________________

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

3) ఈ క్షేత్రం ఏ జిల్లాలో ఉన్నది?

______________________________

4) రాజన్నకు ఎలాంటి మొక్కులు చెల్లిస్తారు?

______________________________

5) ఇక్కడ ఉన్న ఇతర ఆలయాలు ఏవి?

______________________________

## III సొంతంగా రాయడం

అ) కాళేశ్వరం క్షేత్రంలోని ప్రత్యేకతలను రాయండి.

ఆ) నదీజలాలు పవిత్రమని తెలుసుకున్నాం కదా! మరి నదీతీరాలకు వెళ్ళినప్పుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో సొంతమాటలలో రాయండి.

## IV సృజనాత్మకత

అ) గుట్టల పక్కన నదీప్రవాహం, పడవలు, చెట్లు, సూర్యుడు, ఎగిరే పక్షులు, పంటపొలాలు ఉండే విధంగా చిత్రం గీయండి. రంగులు వేసి ఆ చిత్రం గురించి రాయండి.

## V పదజాలం

అ) కింది పదాలతో సొంతవాక్యాలను రాయండి.

ఉదా: శ్రేష్ఠమైనది = అన్ని దానాలలో కెల్లా విద్యాదానం శ్రేష్ఠమైనది.

1) ఆలయం = ______________________________

2) విశ్వాసం = ______________________________

3) ప్రత్యేకత = ______________________________

4) ప్రతీతి = ______________________________

5) సహజం = ______________________________

SCERT TELANGANA

**ఆ) కింది పదాల వరుసలో వేరుగా ఉన్న పదానికి '◯' చుట్టండి.**

1) కృష్ణా, తుంగభద్ర, నాగార్జునసాగర్, గోదావరి

2) హైదరాబాదు, నిజామాబాదు, ఆదిలాబాదు, కాళేశ్వరం

3) చెరువు, కుంట, నది, బావి

4) ఆకాశం, నక్షత్రం, చంద్రుడు, భూమి

**ఇ) కింద ఇచ్చిన పదం చివరి అక్షరంతో మొదలయ్యే పదాలను రాయండి.**

ఉదా: పనస సవరం రంపం ________

________ ________ ________ ________

## VI భాషను గురించి తెలుసుకుందాం

**అ) కింద ఇచ్చిన పదాలలో అచ్చులతో మొదలయ్యే పదాలు, హల్లులతో మొదలయ్యే పదాలను వేరుచేసి రాయండి.**

| | | | | |
|---|---|---|---|---|
| ఎలుక | పలక | ఉష | తబల | ఆట |
| మడత | ఈక | సవరం | ఓడ | దండ |

| అచ్చులతో వచ్చే పదాలు | హల్లులతో వచ్చే పదాలు |
|---|---|
| ________ | ________ |
| ________ | ________ |
| ________ | ________ |
| ________ | ________ |
| ________ | ________ |

**ఆ) కింది పదాలలో ఎక్కడ దీర్ఘాక్షరాలు ఉండాలో గుర్తించండి. వాటిని సరిచేసి రాయండి.**

1) నిరజ ________ 6) మెక ________

2) పులు ________ 7) ముకుడు ________

3) చెప ________ 8) కకర ________

4) దొమ ________ 9) విరుడు ________

5) కకి ________ 10) దరం ________

SCERT TELANGANA



**ఇ) కింది పదాలు చదువండి. వీటిలో ఒత్తు అక్షరాలకు ‘ ◯ ’ చుట్టండి.**

| | | | | |
|---|---|---|---|---|
| మగ్గము | బస్సు | కొయ్య | లక్క | జున్ను |
| ధర్మము | కాళేశ్వరం | ఆహ్లాదం | సర్పము | పొగడ్త |

**ఈ) కింది పదాలను స్పష్టంగా చదువండి. ఒత్తులు ఉన్న అక్షరాలను పలుకండి.**

| | | | | | |
|---|---|---|---|---|---|
| శాస్త్రం | రాష్ట్రం | జ్యోత్స్న | ఈర్ష్య | సామర్థ్యం | సత్త్వం |
| స్త్రం | ష్ట్రం | త్స్న | ర్ష్య | ర్థ్య | త్త్వ |

పై అక్షరాలు చూశారు కదా! ఇక్కడ ఒక హల్లుకు రెండు హల్లుల ఒత్తులు చేరాయి.

ఇట్లా ఒక హల్లుకు రెండు ఒత్తులు చేరితే వాటిని “సంశ్లేష” అక్షరాలు అంటారు.

**ఉ) కింది పట్టికలో ఉన్న ద్విత్వ, సంయుక్త, సంశ్లేష అక్షరాల పదాలను గుర్తించి, వేరుచేసి రాయండి.**

| | | | | |
|---|---|---|---|---|
| కర్మ | ఎద్దు | సున్నం | హస్తం | కర్పూరం |
| స్త్రీ | వర్షం | శాస్త్రం | నల్లి | జ్యోత్స్న |
| సామర్థ్యం | రెప్ప | అత్త | ఈర్ష్య | సూర్యుడు |
| అగస్త్యుడు | దర్శనం | రాట్నం | పచ్చిక | సత్త్వం |
| అస్త్రం | తత్త్వం | వస్త్రం | సంస్కృతం | ఇస్త్రి |

| ద్విత్వాక్షర పదాలు | సంయుక్తాక్షర పదాలు | సంశ్లేషాక్షర పదాలు |
|---|---|---|
| | | |
| | | |
| | | |
| | | |
| | | |
| | | |
| | | |

SCERT TELANGANA

## VII ప్రాజెక్టుపని

తెలంగాణలోని దర్శనీయ స్థలాల పట్టికను తయారుచేయండి. తరగతి గదిలో ప్రదర్శించండి.

### నేనివి చేయగలనా?

| | | |
|---|---|---|
| 1) | పుణ్యక్షేత్రం గురించి చెప్పగలను. | ఔను / కాదు |
| 2) | పాఠం చదివి వివరాలు పట్టికలో రాయగలను. పేరా చదివి ప్రశ్నలకు జవాబులు రాయగలను. | ఔను / కాదు |
| 3) | క్షేత్రంలోని ప్రత్యేకతలను, నదీ ప్రాంతాలలో తీసుకోవలసిన జాగ్రత్తలను రాయగలను. | ఔను / కాదు |
| 4) | చిత్రం గీసి, రంగులు వేసి, దాని గురించి రాయగలను. | ఔను / కాదు |
| 5) | పదాలతో సొంతవాక్యాలు రాయగలను. | ఔను / కాదు |
| 6) | ద్విత్వ, సంయుక్త, సంశ్లేష పదాలను గుర్తించగలను. | ఔను / కాదు |

SCERT TELANGANA

### సూక్తి


మనిషికి చదువు, సంస్కారం, సభ్యత నేర్పే 'బడి'
ఎంత కీలకమో, ఆధ్యాత్మికతను, పుణ్యాన్ని
అందించే 'గుడి' అంతే కీలకం.

– స్వామి వివేకానంద


తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

# 5. అమాయకుడు

కింది బొమ్మను చూడండి, మాట్లాడండి.



ప్రశ్నలకు జవాబులు చెప్పండి

- బొమ్మను చూడండి. ఎవరెవరున్నారు? వాళ్ళు ఏంచేస్తున్నారు?
- పిల్లలు ఎందుకు నవ్వుతున్నారు?
- గాడిదపై కూర్చున్న వ్యక్తిని చూస్తుంటే మీకేమనిపిస్తున్నది?



విద్యార్థులకు సూచనలు

- పాఠంలోని బొమ్మలు చూడండి.
- పాఠం చదువండి. అర్థంకాని పదాల కింద గీత గీయండి.
- గీత గీసిన పదాలకు అర్థాలను మీ మిత్రులనుగాని, ఉపాధ్యాయులనుగాని అడగండి. లేదా **'పదాలు-అర్థాలు'** అనే పట్టికలో చూసి తెలుసుకోండి.

SCERT TELANGANA

సోము ఉత్త అమాయకుడు. చదువు అబ్బలేదు. తల్లికి సోము గురించే బెంగ. వాడికి కనీసం పనులైనా నేర్పాలనుకున్నది. ఓ రోజు కొడుకును పిలిచింది. "ఇంతకాలం నిన్ను కూర్చోబెట్టి తిండిపెట్టాను. రోజు రోజుకీ నా ఒంట్లో శక్తి తగ్గిపోతోంది. ఏదైనా పనిచేస్తేనే తిండిపెడతాను" అన్నది.

'అమ్మా! నేను ఇప్పటి నుంచి నిలబడే తింటాలే' అన్నాడు సోము. కొడుకు అమాయకపు మాటలకు నవ్వుకున్నది. ఈ రోజు నుండి పని చెయ్యాల్సిందే అని పనికి పంపింది.



వడ్ల బస్తాలతో ఆ ఊరి రామయ్య నిలబడ్డాడు. ఎడ్లబండిలోకి బస్తాలను ఎక్కించాలి. ఎవరైనా దొరుకుతారా! అని అటూ ఇటూ చూస్తున్నాడు. ఇంతలో రామయ్యకు సోము కనిపించాడు. 'ఒరేయ్! సోమూ! గీ బస్తాలు బండ్లో వేస్తావా!' అని పిలిచాడు. మొత్తం బస్తాలు బండ్లో వేయించుకున్నాడు. ఓ పది రూపాయల నోటు చేతిలో పెట్టాడు. దాన్ని అటూ ఇటూ తిప్పుతూ వదిలేశాడు. అదికాస్తా గాలికి ఎటో ఎగిరిపోయింది. ఇంటికి వచ్చి తల్లికి జరిగిన విషయం చెప్పాడు. 'ఒరేయ్! అవి డబ్బులురా! ఎవరైనా ఇస్తే జేబులో పెట్టుకొని రావాలి' అన్నది. సరేనని బుద్ధిగా తల ఊపాడు.



మరునటి రోజు అలా ఊర్లో తిరగసాగాడు. ఓచోట ముసలవ్వ కట్టెలు విరుస్తూ కనబడింది. దగ్గరకు వెళ్ళి 'అవ్వా!



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

SCERT TELANGANA

నేను సాయం చెయ్యనా! అన్నాడు. గొడ్డలితో బోలెడన్ని కట్టెలు కొట్టి పెట్టాడు. అవ్వ ఎంతో సంతోషపడింది. 'ఎంత మంచివాడివి నాయనా! ఇదిగో ఈ వెన్నముద్ద తీసుకో. నెయ్యి కాచుకో. కమ్మగా అన్నంలో కలుపుకొని తిను' అన్నది. ఓ దొప్పలో బత్తాయి కాయంత వెన్నముద్ద పెట్టి ఇచ్చింది. సోముకు తల్లి మాటలు గుర్తుకు వచ్చాయి. బయటికి వచ్చిన తర్వాత దొప్ప అవతల పడేశాడు. వెన్నముద్దను జేబులో పెట్టుకున్నాడు. ఇంటికి వచ్చేటప్పుడు బాగా ఎండ ఉంది. ఆ వేడికి వెన్నంతా కరిగింది. చొక్కా నిండా కారిపోయింది. తల్లికి చూపిద్దామనుకునేసరికి కనబడలేదు. జిడ్డు జిడ్డుగా మరకలు తప్ప ఏం మిగల్లేదు.

కొడుకును ఏమనాలో అర్థం కాలేదు. 'ఒరేయ్! ఎట్లారా? నీతో? ఇలాంటివి ఎవరైనా ఇస్తే డబ్బాలో వేసి పట్టుకొని రావాలి' అన్నది. 'సరేనమ్మా!' అన్నాడు.

తర్వాత రోజు పనికోసం తిరుగుతుంటే ఓ ఆసామి చూశాడు. సోమును పిలిచి పనులు చేయించుకున్నాడు. 'ఇదిగో! ఈ కోడిని తీసుకొని వెళ్ళు. మంచిగా పెంచుకో. అది గుడ్లు పెడుతుంది! అన్నాడు. తల్లి చెప్పింది గుర్తొచ్చింది. దాన్ని పట్టుకొని బయటకు వచ్చాడు. తనవెంట తెచ్చుకున్న డబ్బాలో వేశాడు. గట్టిగా మూతపెట్టాడు. తల్లి దగ్గరకొచ్చి సంతోషంగా మూత తెరిచాడు. ఇంకేముంది కోడి ఊపిరాడక చచ్చిపోయింది. కొడుకు నిర్వాకానికి ఏం చేయాలో తోచలేదు. ఎలా చెబితే అర్థమవుతుందో తెలియక తలపట్టుకుంది. వీడికి అందరికి సాయం చేసే గుణం ఉన్నది. కానీ వీడిని ఎవరు బాగుపరుస్తారో! అనుకున్నది. చదువుకుంటే బాగుపడతాడని అనుకున్నది. ఆ ఊరి బడికి తీసుకొని వెళ్ళి బళ్ళో చేర్చింది.



SCERT TELANGANA

# భాషాసామర్థ్యాల సాధన

## I వినడం-ఆలోచించి మాట్లాడడం

అ) ఈ కథ విని నవ్వుకున్నారు కదా! ఇలా మీకు నవ్వు తెప్పించిన సంఘటనలను చెప్పండి.

ఆ) సోము గురించి విన్న తర్వాత మీకు ఏమనిపించింది? చెప్పండి.

## II ధారాళంగా చదువడం - అర్థం చేసుకోవడం

అ) పాఠం ఆధారంగా కింది వాక్యాలు తప్పో, ఒప్పో గుర్తించండి.

1) 'ఏదైనా పనిచేస్తేనే తిండిపెడతాను' అని తల్లి అన్నది. ( )

2) రామయ్య వంద రూపాయల నోటు సోము చేతిలో పెట్టాడు. ( )

3) సోము ఉత్త అమాయకుడు. ( )

4) ముసలవ్వ బత్తాయి కాయంత వెన్నముద్ద దొప్పలో పెట్టి సోముకు ఇచ్చింది. ( )

5) సోమును వాళ్ళమ్మ బడిలో చేర్చింది. ( )

ఆ) పాఠం చదువండి. కింది వాక్యాల తర్వాత వచ్చే వాక్యాలను రాయండి.

1) అమ్మా! నేను ఇప్పటి నుంచి నిలబడే తింటాలే' అన్నాడు సోము.

______________________________

2) గొడ్డలితో బోలెడన్ని కట్టెలు కొట్టిపెట్టాడు.

______________________________

3) తల్లి దగ్గరకొచ్చి సంతోషంగా మూత తెరిచాడు.

______________________________

4) కానీ వీడిని ఎవరు బాగుపరుస్తారో! అనుకున్నది.

______________________________

SCERT TELANGANA


తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

## III సొంతంగా రాయడం

**అ) కింది ప్రశ్నలకు జవాబులను రాయండి.**

1) తల్లి సోముకు పనులెందుకు నేర్పాలనుకున్నది?

2) సోము చేసిన పనుల్లో మీకు బాగా నవ్వు తెప్పించిన ఒక అంశం గురించి సొంతమాటల్లో రాయండి.

3) సోము అమాయకుడేనా? ఎందుకు?

## IV సృజనాత్మకత

**అ) అమాయకపు సోము ఏమేమి చేశాడో తెలుసుకున్నారు కదా! బడిలో చేరిన సోము ఎలాంటి అమాయకపు పనులు చేసి ఉంటాడో ఊహించి చెప్పండి. ఏదైనా ఒక దానిని రాయండి.**

## V పదజాలం

**అ) కింది పదాలతో సొంత వాక్యాలను రాయండి.**

1) బెంగ : ________________

2) డబ్బులు : ________________

3) గుర్తుకురావడం : ________________

4) సాయం : ________________

5) చదువు : ________________

**ఆ) కింది పదాలకు బహువచనాలు రాయండి.**

1) కోడి ________ 5) కాయ ________

2) నోటు ________ 6) మరక ________

3) మేక ________ 7) డబ్బా ________

4) ఎద్దు ________ 8) గొడ్డలి ________

SCERT TELANGANA

## VI భాషను గురించి తెలుసుకుందాం

### అ) కింది పేరాను చదువండి.

రాము, గోపి, చందన, వనజ, దీపిక, మోషె, రహీం వీరంతా హైదరాబాదులోని జంతు ప్రదర్శనశాల చూడటానికి వచ్చారు. వీరు వరంగల్, కరీంనగర్, ఆదిలాబాద్, కొత్తగూడెం ప్రాంతాలకు చెందినవారు. జూపార్క్‌లో పులి, సింహం, ఏనుగు, కుందేలు మొదలైన జంతువులనే కాకుండా చిలుకలు, పావురాలు, నెమలి, వడ్రంగి పిట్ట, పాలపిట్ట వంటి పక్షులను చూశారు. తమతో తెచ్చుకున్న అరటి, జామ, సపోటా, బత్తాయి, యాపిల్ పండ్లను తిన్నారు.

పై పేరాలో ఉన్న వ్యక్తులు, ఊళ్ళు, జంతువులు, పక్షులు, పండ్ల పేర్లు చదివారు కదా! ఇలా పేర్లను తెలిపే వాటిని 'నామవాచకాలు' అంటారు.

పై పేర్లతో పాటుగా మరికొన్ని నామవాచక పదాలను కింది పట్టికలో రాయండి.

| స్నేహితుల పేర్లు | ఊళ్ళ పేర్లు | జంతువుల పేర్లు | పక్షుల పేర్లు | పండ్ల పేర్లు |
|---|---|---|---|---|
| | | | | |

SCERT TELANGANA

## VII ప్రాజెక్టుపని

మీరు తెలిసిన ఏదైనా హాస్యకథను సేకరించండి. దీనిని రాసి తరగతి గదిలో చదివి వినిపించండి.

## నేనివి చేయగలనా?

1) సోము కథను సొంతమాటల్లో చెప్పగలను. ఔను / కాదు

2) పాఠం ఆధారంగా తర్వాత వచ్చే వాక్యాలను రాయగలను. ఔను / కాదు

3) సోము గురించి సొంతమాటల్లో రాయగలను. ఔను / కాదు

4) సోము కథను నాటకీకరణ చేయగలను. ఔను / కాదు

5) ఇచ్చిన పదాలతో సొంతవాక్యాలు, బహువచనాలను రాయగలను. ఔను / కాదు

6) నామవాచక పదాలను గుర్తించగలను, రాయగలను. ఔను / కాదు


SCERT TELANGANA

## సూక్తి

ఒక మనిషిని అతడు చేసిన పనినిబట్టి అంచనావేయాలి. ఆ పనిచేయడంలో అతనికి ప్రేరణ ఇచ్చిన ఉద్దేశ్యాన్ని బట్టికాదు.

– మహాత్మాగాంధీ

# ఎవరు నేను?



ఎవరునేను? ఎవరునేను?
కొమ్మలతో ఎత్తుగా
రెమ్మలతో గుబురుగా
అవని అంత అలుముకున్న
ఆకు పచ్చదనం నేను

పూల పరిమళాలతో
గాలి చల్లదనంతో
పండ్ల తియ్యదనంతో
ప్రేమగ నే పిలుస్తాను

ఎవరునేను? ఎవరునేను?

పిట్టలు, పురుగులు
పాములు, చీమలు
నా కొమ్మల్లో రెమ్మల్లో
సందుల్లో తొర్రల్లో
గూళ్ళు కట్టుకుంటాయి
గుడ్లు పెట్టుకుంటాయి
పసిపిల్లలు మీరంతా
నా చుట్టూ కూడుతారు

నా నీడలో ఆడుతారు
నా కొమ్మల ఎక్కి ఎక్కి
నా రెమ్మల నక్కి నక్కి
పువ్వులతో పోటీపడి
నవ్వులు చిందిస్తారు
తీయనైన పండ్లుతిని
మురిసి మురిసి పోతరు

గురుతొచ్చానా? పిల్లలూ!
గురుతొచ్చానా?
చెట్టును నేను! - పచ్చని
చెట్టును నేను!
మీ జాతి మనుగడకు,
తొలిమెట్టును నేను!

SCERT TELANGANA

# 6. అన్నం

**కింది బొమ్మను చూడండి, మాట్లాడండి.**



**ప్రశ్నలకు జవాబులు చెప్పండి**

- పై బొమ్మలో ఏమేమి కనిపిస్తున్నాయి?
- పొలంలో ఉన్నవాళ్ళు ఏం చేస్తున్నారు?
- రైతు పొలం దున్నుతున్నాడు కదా! ఇంకా ఏమేమి చేస్తాడు?
- పంట పొలాలకు నీరు ఎక్కడ నుండి వస్తుంది?



**విద్యార్థులకు సూచనలు**

- పాఠంలోని బొమ్మలు చూడండి.
- పాఠం చదువండి. అర్థంకాని పదాల కింద గీత గీయండి.
- గీత గీసిన పదాలకు అర్థాలను మీ మిత్రులనుగాని, ఉపాధ్యాయులనుగాని అడగండి. లేదా **'పదాలు-అర్థాలు'** అనే పట్టికలో చూసి తెలుసుకోండి.

SCERT TELANGANA



# అన్నం

## (సంభాషణ)

**నాయనమ్మ** : ఒరే నవీన్! సరిగ్గా తినరా! ఎందుకట్లా అన్నం కిందపడేస్తున్నావు? నీకసలు అన్నం విలువ తెల్సా?

**నవీన్** : తెల్సులే నాయనమ్మ. నాన్న బియ్యం తెస్తాడు. అమ్మ వండుతది. నువ్వు, నేను తింటాం.

**నాయనమ్మ** : నీకు తినడమొకటే తెలుసుకానీ ఆ బియ్యం ఎట్లా వస్తాయో తెలియదు.

**నవీన్** : ఎందుకు తెలియదు? నాన్న సంతకు వెళ్ళి తెస్తాడు. అంతేగా!

**నాయనమ్మ** : బియ్యం 'మార్కెట్'లో పండేవి కాదులే! మీ నాన్న నడుగు. బియ్యం ఎట్లా వస్తాయో చెబుతాడు.

**నవీన్** : సరే నాయనమ్మ... నాన్ననే అడుగుతాను. (తండ్రితో) నాన్నా! అసలు బియ్యం ఏ చెట్టుకు కాస్తాయి?

**నాయనమ్మ** : చూశావా హరీ! నీ కొడుకు తెలివి, ఎంతసేపూ ఆ టీవీలు, సెల్‌ఫోన్లే లోకంలా బతికితే ఇట్లాగే 'బియ్యం ఏ చెట్టుకు కాస్తాయి' అని అడగాల్సి వస్తుంది. ఇప్పటికైనా వాన్ని ఆ పల్లెల వెంట తీసుకెళ్ళి పంటలు పొలాలు చూపించు.



**హరి** : (నవీన్ తండ్రి) : సరేలే అమ్మా... చూపిస్తాలే!

**నవీన్** : నాన్నా! బియ్యం చెట్లు పెద్దగా ఉంటాయా? మనం చెట్టెక్కి తెంపుకోవాలా?



SCERT TELANGANA



**హరి** : బియ్యం చెట్లు అనకూడదు. వాటిని వరిపైరు అంటారు. అవి మనం ఎక్కేటంత పెద్దగా ఉండవు. అయినా తినబోతూ రుచులడగడం దేనికి? చూస్తావుగదా!

**నవీన్** : (చుట్టూచూస్తూ) పల్లెటూరు భలే పచ్చగా ఉంది నాన్నా! పచ్చని చెట్లు, పారేనీళ్ళు, ఇదుగో... ఇదంతా పచ్చగా పరుచుకుందేమిటి?

**హరి** : ఇదే నువ్వడిగిన వరిపైరు.

**నవీన్** : ఇంత చిన్నగా ఉంటాయా! ఇవేంటి వేలాడుతున్నాయి?


**హరి** : అవి వరిగొలుసులు. ఆ గొలుసులకు వేలాడుతున్నవే వరిగింజలు. వడ్లు అని కూడా అంటారు.

**నవీన్** : వడ్లా! మరి బియ్యమేవి? బియ్యం కాస్తాయి అన్నారు కదా!

**హరి** : వరిపైర్లకు బియ్యం నేరుగా కాయవు. ఈ వడ్ల నుండే బియ్యం తీస్తారు.

**నవీన్** : అమ్మో! వాటిని బయటకెవరు తీస్తారు నాన్నా?

**హరి** : రైతులు పండించిన ఈ పంటను మిల్లర్లు గిర్నీలో వేసి తిప్పితే బియ్యం బయటకు వస్తాయి.



SCERT TELANGANA



నవీన్ : రైతులా! రైతులెవరు నాన్నా?

హరి : రైతులంటే తెలియదా? అదుగో అక్కడ పొలం దున్నుతున్నాడే... అతడే రైతు.

నవీన్ : అవునా... మరి రైతులేం చేస్తారు?

హరి : పంటలు పండించే వారే రైతులు. బియ్యం అన్నం రూపంలో మన నోటిదాకా రావాలంటే రైతులు నాగలితో పొలాన్ని దున్నాలి. చదును చేయాలి. నీళ్ళు కట్టాలి. నాట్లువేయాలి. పంట ఏపుగా పండేలా చూడాలి. తర్వాత వరి కోయాలి. వడ్లను తూర్పారబట్టాలి. వాటిని బండ్లకెత్తి రైసుమిల్లుకు తీసుకెళ్ళాలి. మిల్లులో వడ్లువేసి గిర్నీపట్టాలి. అప్పుడుగాని బియ్యం చేతికి వస్తాయి.

నవీన్ : అమ్మో! నాన్నా! మనం రోజూ తినే అన్నంలోని బియ్యం వెనక ఇంత కష్టం ఉందా?

హరి : మరేమనుకున్నావ్? నువ్వు రోజూ అన్నం తినేటప్పుడు ఎంతో వృథా చేస్తున్నావు కదా! దానివెనుక ఈ రైతుల శ్రమ, కష్టనష్టాలు దాగున్నాయని అర్థమైంది కదా!

నవీన్ : అర్థమైంది నాన్నా! ఇంకెప్పుడూ నేను అన్నంలో ఒక్క మెతుకు కూడా వృథాచెయ్యను. పారవేయను కూడా!

SCERT TELANGANA


తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

# భాషాసామర్థ్యాల సాధన

## I వినడం-ఆలోచించి మాట్లాడడం

అ) మీ ప్రాంతంలో పండించే ఒక పంట గురించి చెప్పండి.

ఆ) పచ్చని పంట పొలాలను చూసినప్పుడు మీకేమనిపిస్తుందో చెప్పండి.

ఇ) పంట పండించాలంటే విత్తనం నాటడం దగ్గర నుండి ధాన్యం చేతికందే వరకు ఏమేం చేయాలో చెప్పండి.

## II ధారాళంగా చదువడం - అర్థం చేసుకోవడం

అ) పాఠం ఆధారంగా కింది వాక్యాల్లో తప్పు (×) ఒప్పు (✓) లను గుర్తించండి.

1) రైతులు నాగలితో పొలం దున్నుతారు. (   )

2) వరిపైరుకు బియ్యం నేరుగా కాస్తాయి. (   )

3) వడ్లను గిర్నీలోపోసి పట్టిస్తే బియ్యం వస్తాయి. (   )

4) బియ్యం సూపర్ మార్కెట్‌లో పండిస్తారు. (   )

5) రైతు శ్రమను గుర్తించి అన్నం వృధా చేయకూడదు. (   )

ఆ) కింది పేరా చదువండి. ప్రశ్నలకు జవాబులను రాయండి.

ప్రతి సంవత్సరం శ్రావణమాసం అమావాస్య రోజును పొలాల అమావాస్యగా జరుపుకుంటాం. దీనిని పశువుల పండుగ అని కూడా అంటారు. పొలాలను దున్నడానికి ఉపయోగించే ఎద్దులను వాటితోపాటు ఆవులను కడిగి కొత్త బట్టలతో అందంగా అలంకరిస్తారు. వాటి కొమ్ములకు రంగులు వేస్తారు. పశువులకే కాదు పశువుల కాపరికి కూడా కొత్త బట్టలు పెడతారు. ఇంకా కానుకలు, పైకం కూడా సమర్పిస్తారు. ఈ పొలాల అమావాస్య రోజున పశువులు, పశువుల కాపరికి ఏ పని చెప్పకుండా విశ్రాంతినిస్తారు. పశువుల ప్రతిమలను మట్టితో చేసి పూజించి నైవేద్యం సమర్పిస్తారు. దానిని పశువులకు తినడానికి పెడతారు. ఈ పొలాల అమావాస్య మన తెలంగాణ రాష్ట్రంలో రైతులకు సంబంధించిన ముఖ్యమైన పండుగ. ఉమ్మడి నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాల్లో ఘనంగా జరుపుకుంటారు. రైతుకు వెన్నుదన్నుగా ఉండి రైతుతోపాటు శ్రమచేసే పశువుల శ్రమను గౌరవించి ఈ పండుగ జరుపుకోవడం ఒక మంచి సంప్రదాయం.

SCERT TELANGANA

1) పొలాల అమావాస్య ఏ మాసంలో వస్తుంది?

2) పొలాల అమావాస్య పండుగ రోజున ఏ జంతువులను అలంకరిస్తారు?

3) పొలాల అమావాస్య ఎవరికి సంబంధించిన ముఖ్యమైన పండుగ?

4) పొలాల అమావాస్యను ఘనంగా ఏయే జిల్లాల్లో జరుపుకొంటారు?

5) పొలాల అమావాస్య పండుగను జరుపుకోవడం మంచి సంప్రదాయం అని ఎందుకు అంటారు?

## III సొంతంగా రాయడం

### అ) కింది ప్రశ్నలకు మూడు నాలుగు వాక్యాలలో జవాబులను రాయండి.


1) నవీన్ వాళ్ళ నాన్న నవీన్‌ను పల్లెకు ఎందుకు తీసుకొని వెళ్ళాడు?

2) వరి పండించడానికి రైతు ఏమేమి చేస్తాడు?

3) 'అన్నంలో ఒక్క మెతుకు కూడా వృధాచేయనని' నవీన్ ఎందుకు అన్నాడు?

## IV సృజనాత్మకత

### అ) కింది బొమ్మ చూసి వారు ఏం మాట్లాడుకుంటున్నారో ఊహించి సంభాషణ రూపంలో రాయండి.



SCERT TELANGANA

**అమ్మ** : పిల్లలూ! అన్నం కింద పడేయకండి. జాగ్రత్తగా తినండి.

**పాప** : నేను పడేయను. తమ్ముడికి తినడం రాక అప్పుడప్పుడు పడేస్తాడమ్మా!

**బాబు** : అన్నం కిందపడేది కొంచెమే కదా! ఏం కాదులే అమ్మా!

**అమ్మ** : ______________________

**పాప** : ______________________

**బాబు** : ______________________

**అమ్మ** : ______________________


**బాబు** : ______________________

## V పదజాలం

### అ) కింది పదాల వరుసలో వేరుగా ఉన్నదాన్ని గుర్తించండి.

| | | | | |
|---|---|---|---|---|
| 1) | వరి | జొన్న | జామ | గోధుమ |
| 2) | కలం | కాగితం | పుస్తకం | నాగలి |
| 3) | నలుపు | గెలుపు | ఎరుపు | తెలుపు |
| 4) | సీతాఫలం | చామంతి | మందారం | గులాబి |

### ఆ) రైతుతో సంబంధం ఉన్న పదాలు ' ' లో రాయండి.




SCERT TELANGANA

ఇ) పాఠం ఆధారంగా బహువచనాలు రాయండి.

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1) | పంట | ________ | 5) | రాజు | ________ |
| 2) | రైతు | ________ | 6) | చెట్టు | ________ |
| 3) | పైరు | ________ | 7) | పల్లె | ________ |
| 4) | గొలక | ________ | 8) | నెల | ________ |

ఈ) కింది గళ్ళలో కొన్ని పంటల పేర్లు ఉన్నాయి. వాటిని గుర్తించి రాయండి.

| | | | | |
|---|---|---|---|---|
| మి | ర | ప | త్తి | * |
| ను | స | ల్లి | వ | గో |
| ము | పె | ఉ | రి | ధు |
| లు | గ | న | శ | మ |
| కు | సు | మ | క్క | లు |
| మొం | తు | లు | వా | ఆ |

ఉదా : మినుములు

________ ________

________ ________

________ ________

________ ________

ఉ) కింది పదాలను సొంతవాక్యాలలో ఉపయోగించి రాయండి.

ఉదా : వరిపైరు : మనందరి కడుపు నిండా అన్నం పెట్టాలని రైతులు వరిపైర్లు వేశారు.

1) నాగలి : ________

2) చదును : ________

3) పంట : ________

4) మెతుకు : ________

5) వృథా : ________

## VI భాషను గురించి తెలుసుకుందాం

అ) కింది వాక్యాలను చదువండి. వాటిలో ఉన్న నామవాచకాల కింద గీత గీయండి.

1) మానస చాలా మంచిది.
2) కోతి నా చేతిలోని జామకాయ లాక్కుంది.
3) మల్లెపూలు సువాసనను ఇస్తాయి.
4) చార్మినార్ హైదరాబాదులో ఉన్నది.
5) మన రాజధాని హైదరాబాదును భాగ్యనగరం అని కూడా అంటారు.

SCERT TELANGANA


తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

ఆ) మీకు తెలిసి మరికొన్ని నామవాచకాలు రాయండి.

______ ______ ______ ______

______ ______ ______ ______

______ ______ ______ ______

______ ______ ______ ______

## VII ప్రాజెక్టుపని

బియ్యంతో తయారుచేసే వంటకాలు ఏవి? వీటిలో ఏదైనా ఒక దానిని ఎలా తయారుచేస్తారో చెప్పండి.

### నేనివి చేయగలనా?

| | | |
|---|---|---|
| 1) | ఏదైనా ఒక పంట పండించే విధానం గురించి సొంతమాటల్లో చెప్పగలను. | ఔను / కాదు |
| 2) | ఇచ్చిన పేరా చదివి జవాబులు రాయగలను. | ఔను / కాదు |
| 3) | రైతు శ్రమ గురించి సొంతమాటల్లో రాయగలను. | ఔను / కాదు |
| 4) | చిత్రాన్ని చూసి సంభాషణలు రాయగలను. | ఔను / కాదు |
| 5) | వేరుగా ఉన్న పదాన్ని గుర్తించగలను. ఇచ్చిన పదానికి సంబంధించిన పదాలు రాయగలను. పదాలతో సొంతవాక్యాలను రాయగలను. | ఔను / కాదు |
| 6) | ఇచ్చిన వాక్యాలలో నామవాచకాలను గుర్తించగలను. | ఔను / కాదు |

### సూక్తి

మనిషి జీవితంలో వచ్చే ప్రతిరోజూ, క్రితం రోజుకన్నా కాస్తో కూస్తో ఎక్కువ విషయాలు నేర్చుకోవాలి.

– రవీంద్రనాథ్ ఠాగూర్

SCERT TELANGANA

# 7. శతక పద్యాలు

**కింది బొమ్మను చూడండి, మాట్లాడండి.**




**ప్రశ్నలకు జవాబులు చెప్పండి**

- బొమ్మలో ఎవరెవరు ఉన్నారు? ఏమి చేస్తున్నారు?
- మీరెప్పుడైనా ఇలాంటి పోటీల్లో పాల్గొన్నారా?
- మీరెప్పుడైనా మైకు పట్టుకొని మాట్లాడారా? ఏం మాట్లాడారో చెప్పండి.



**విద్యార్థులకు సూచనలు**

- పాఠంలోని బొమ్మలు చూడండి.
- పాఠం చదువండి. అర్థంకాని పదాల కింద గీత గీయండి.
- గీత గీసిన పదాలకు అర్థాలను మీ మిత్రులనుగాని, ఉపాధ్యాయులనుగాని అడగండి. లేదా **'పదాలు-అర్థాలు'** అనే పట్టికలో చూసి తెలుసుకోండి.

SCERT TELANGANA


తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

1) ఉప్పుకప్పురంబు నొక్కపోలికనుండు
చూడచూడ రుచుల జాడవేరు
పురుషులందు పుణ్యపురుషులు వేరయా
విశ్వదాభిరామ వినురవేమ!




**తాత్పర్యం :** ఉప్పు, కర్పూరం రెండు చూడటానికి పైకి తెల్లగానే ఉంటాయి. కానీ వాటి రుచులు వేరువేరుగా ఉంటాయి. అలాగే మనుషులందరు పైకి ఒకే మాదిరిగా కనిపించినా వారి గుణాలు వేరుగా ఉంటాయి. వారి గుణాలను బట్టి మంచివారు ఎవరో, చెడ్డవారు ఎవరో తెలుస్తుంది.



2) అన్ని దానములను నన్నదానమె గొప్ప
కన్నతల్లి కంటె ఘనము లేదు
ఎన్నగురుని కన్న నెక్కువ లేదయా
విశ్వదాభిరామ వినురవేమ!

**తాత్పర్యం :** ఆకలితో బాధపడతున్నవారికి అన్నముపెట్టుట అన్నిదానాలకంటె ఎంతో గొప్పది. ఈ ప్రపంచంలో ఏ జీవికైనను తల్లికన్న ఎక్కువ అయినది ఏమీ ఉండదు. ఎంత వెతికినా గురువు కన్న ఎక్కువ అయిన వ్యక్తి ఎవ్వరూ ఉండరు.

3) కనకపు సింహాసనమున
శునకము గూర్చుండబెట్టి శుభలగ్నమునన్
దొనరగ బట్టము గట్టిన
వెనుకటిగుణమేల మాను వినరా సుమతీ!



**తాత్పర్యం :** సుమతీ! మంచి ముహూర్తం చూసి కుక్కను బంగారు గద్దెపైన కూర్చోబెట్టినా ఏమీ ఫలితముండదు. కుక్క తన పాతగుణాలను మానదు. దాని బుద్ధి మారదు. అలాగే నీచుడైన మనిషికి ఎంత గౌరవం ఇచ్చినా, ఎంత మంచి పదవి లభించినా తన బుద్ధిని మానుకోలేదు.

SCERT TELANGANA

4) తలనుండు విషము ఫణికిని
వెలయంగా దోక నుండు వృశ్చికమునకున్
దలతోకయనక యుండును
ఖలునకు నిలువెల్ల విషము గదరా సుమతీ!



**తాత్పర్యం :** సుమతీ! పాముకు విషం తలలో ఉంటుంది. తేలుకు విషం తోకలో ఉంటుంది. కాని చెడ్డవానికి మాత్రం శరీరం మొత్తం విషమే ఉంటుంది.



5) దొరలు దోచలేరు దొంగలెత్తుకపోరు
భ్రాతృజనము వచ్చి పంచుకోరు
విశ్వవర్ధనంబు విద్యాధనంబురా
లలిత సుగుణజాల తెలుగుబాల!

**తాత్పర్యం :** చదువు అనే సంపదను దొరలు దోచుకోలేరు. దొంగలు దొంగిలించలేరు. అన్నదమ్ములుగాని, అక్కచెల్లెళ్ళుగాని పంచుకోలేరు. ప్రపంచం అభివృద్ధి చెందాలంటే అందరూ బాగా చదువుకోవాలి.

6) గడచిపోయినట్టి క్షణము తిరిగిరాదు
కాలమూరకెపుడు గడపబోకు
దీపమున్నయపుడె దిద్దుకోవలెనిల్లు
విలువదెలిసి చదువు తెలుగుబిడ్డ



**తాత్పర్యం :** సమయము చాల విలువైనది. గడచిపోయిన కాలం తిరిగి రానేరాదు. కావున కాలాన్ని ఎప్పుడూ ఊరకే గడపకూడదు. ప్రతి నిమిషం పనిలో ఉండాలి. దీపం ఉన్నప్పుడే ఇంటిని చక్కగా ఉంచుకోవాలి. చీకటిలో ఏమీ చేయలేము కదా! అలాగే సమయం చేయిజారిన తర్వాత చింతించి లాభం ఉండదు.

SCERT TELANGANA

# భాషాసామర్థ్యాల సాధన

## I వినడం-ఆలోచించి మాట్లాడడం

అ) పాఠంలోని పద్యాలను కంఠస్థం చేయండి. వాటిని రాగయుక్తంగా చదువండి.

ఆ) పద్యాలను నేర్చుకున్నారు కదా! వాటి తాత్పర్యాలను సొంతమాటల్లో చెప్పండి.

## II ధారాళంగా చదువడం - అర్థం చేసుకోవడం

అ) కింది పద్యంలో తారుమారైన పద్యపాదాలను క్రమంలో రాయండి.

కన్నతల్లికంటె ఘనము లేదు
ఎన్నగురుని కన్న నెక్కువ లేదయా
విశ్వదాభిరామ వినురవేమ!
అన్ని దానములను నన్నదానమె గొప్ప

______________________________

______________________________

______________________________

______________________________

ఆ) కింది అర్థాలు వచ్చే పదాలు పాఠంలోని ఏ పద్యాలలో ఉన్నవో గుర్తించండి. రాయండి.

1) కుక్క 2) పాము 3) తేలు 4) అన్నదమ్ములు

________ ________ ________ ________

ఇ) పద్యాల ఆధారంగా కింది పదాలను జతపరచి రాయండి.

| | | |
|---|---|---|
| పాము | విలువైనది | ఉదా: పాము తలలో విషం |
| గొప్పసంపద | తలలో విషం | ________ |
| తేలు | దోచుకోలేరు | ________ |
| చెడ్డవాడు | తోకలో విషం | ________ |
| కాలము | నిలువెల్లా విషం | ________ |

SCERT TELANGANA

### ఈ) కింది గేయం చదవండి. ప్రశ్నలకు జవాబులను రాయండి.

ఛెంగున ఎగిరే లేగమ్మా!
లేగను కన్నా ఆవమ్మా!
ఆవును మేపే మల్లన్నా!
నీడనిచ్చే చెట్టమ్మా!
చెట్టుకింద ఓ గుర్రమా!
గుర్రం కడుపులో పిల్లమ్మా!
నాపేరేమిటో చెప్పమ్మా!

1) లేగ ఎలా ఎగురుతున్నది?

______________________________

2) ఆవును ఎవరు మేపుతున్నారు?

______________________________

3) చెట్టు కింద ఎవరు ఉన్నారు?

______________________________

4) పేరు ఎవరు చెప్పాలి?

______________________________

5) చెట్టు మనకు ఏమి ఇస్తుంది?

______________________________

## III సొంతంగా రాయడం

### అ) కింది ప్రశ్నలకు జవాబులను రాయండి.

1) అన్నింటికన్నా గొప్పదానం ఏది? ఎందుకు?

2) చెడ్డవానికి విషం ఎక్కడ ఉంటుంది?

3) ఏది చాలా విలువైన సంపద? ఎందుకు?

SCERT TELANGANA

## IV సృజనాత్మకత

అ) కింది గేయాన్ని పొడిగించండి.

జలజల రాలును పూలు

సలసల మసులును నీళ్లు

బిరబిర పారును నదులు

______________________________

______________________________

______________________________

______________________________

______________________________

## V పదజాలం

అ) కింది వాక్యాలను చదువండి. గీతగీసిన పదాలకు అర్థాలను రాయండి.

1) శునకము ను దొంగలను వెతకడానికి ఉపయోగిస్తారు. ____________________

2) ఎన్ని మంచి మాటలు చెప్పినా ఖలుడు మారడు. ____________________

3) విద్యను మించిన సంపద లేదు. ____________________

ఆ) కొన్ని జంతువుల పేర్లు కింది గళ్ళలో ఉన్నాయి. వాటిని గుర్తించి రాయండి.

| | | | | |
|---|---|---|---|---|
| న | పా | త | హం | క |
| తి | జ | రు | లు | తే |
| గు | సిం | గు | య | కో |
| లు | ను | గు | క్క | ర్రం |
| ము | జిం | ఎ | ఏ | చి |

1) ____________ 2) ____________

3) ____________ 4) ____________

5) ____________ 6) ____________

7) ____________ 8) ____________

9) ____________ 10) ____________

SCERT TELANGANA

### ఇ) కింది పదాలతో సొంతవాక్యాలు రాయండి.

1) పుణ్యం : ____________________

2) ఘనం : ____________________

3) గుణం : ____________________

4) ధనం : ____________________

5) దీపం : ____________________

### ఈ) కింది పదాలకు బహువచనాలు రాయండి.

1) పురుషుడు: ____________________

2) దానం : ____________________

3) శునకం : ____________________

4) తోక : ____________________

5) దొర : ____________________

6) దీపం : ____________________

## VI భాషను గురించి తెలుసుకుందాం

### అ) కింది వాక్యాలను చదువండి. గీత గీసిన పదాలను చూడండి.

ఉదా: 1) రాణి తెలివైన బాలిక. ఆమె రోజూ బడికి వెళుతుంది.

2) సచిన్ మంచి ఆటగాడు. ఆయన వంద సెంచరీలు చేశాడు.

3) సాయి మంచి మార్కులు తెచ్చుకున్నాడు. అతడు చాలా కష్టపడుతాడు.

4) చిలుక పండు తిన్నది. అది ఎగిరిపోయింది.

5) జయ, సరిత, మంజు సినిమాకు వెళ్ళారు. వాళ్ళు ఆటోలో యింటికి వచ్చారు.

పై వాక్యాలలో 'రాణి'కి బదులుగా – 'ఆమె'

'సచిన్'కు బదులుగా – 'ఆయన'

'సాయి'కి బదులుగా – 'అతడు'

'చిలుక'కు బదులుగా – 'అది'

SCERT TELANGANA

'జయ, సరిత, మంజు'లకు బదులుగా – వాళ్ళు అనే పదాలను వాడారు. రాణి, సచిన్, సాయి, చిలుక, జయ, సరిత, మంజు మొదలైనవి 'పేర్లు'. వాటిని 'నామవాచకాలు' అంటారని మీరు ఇదివరకే చదువుకున్నారు. నామవాచకానికి బదులుగా వాడే పదాలను 'సర్వనామాలు' అంటారు. మొదటి వాక్యంలో 'ఆమె' అనే పదం 'రాణి'ని సూచిస్తుంది. మిగతా వాక్యాలలో కూడా 'ఆయన' అంటే 'సచిన్' అని, 'అతడు' అంటే 'సాయి' అని, 'అది' అంటే 'చిలుక' అని, 'వాళ్ళు' అంటే 'జయ, సరిత, మంజు' అని మనకు అర్థమవుతూ ఉంది.

**కింది వాక్యాలను పరిశీలించి సర్వనామాలను గుర్తించండి. గీత గీయండి.**

1) పులి క్రూరమైన జంతువు. అది వేటాడుతుంది.

2) రాజు బాగా బొమ్మలు గీస్తాడు. అతడు ఎన్నో బహుమతులు పొందాడు.

3) సీత చాలా మంచిది. ఆమె ఎంతో మందికి సహాయం చేసింది.

4) గిరి, రంగ, రాము ఆటలు ఆడారు. వారు బాగా అలసిపోయారు.

## VII ప్రాజెక్టుపని

**ఏవైనా ఐదు శతక పద్యాలను సేకరించండి. వాటిని కంఠస్థం చేసి పాడి వినిపించండి.**

### నేనివి చేయగలనా?

| | |
|---|---|
| 1) పద్యాలు కంఠస్థంచేసి రాగయుక్తంగా చదువగలను. | ఔను / కాదు |
| 2) పద్యపాదాలు సరిచేసి, పద్యాలు పూరించగలను. | ఔను / కాదు |
| 3) ప్రశ్నలకు జవాబులను సొంతంగా రాయగలను. | ఔను / కాదు |
| 4) గీత గీసిన పదాలకు అర్థాలు, ఇచ్చిన పదాలతో సొంతవాక్యాలు, బహువచన పదాలను రాయగలను. | ఔను / కాదు |
| 5) గేయాన్ని పొడిగించి రాయగలను. | ఔను / కాదు |
| 6) సర్వనామ పదాలను గుర్తించగలను. | ఔను / కాదు |

### సూక్తి

సత్యం భగవంతుడికన్నా గొప్పది.

– మహాత్మాగాంధీ

SCERT TELANGANA

# 8. హనుమంతుడు

**కింది బొమ్మను చూడండి, మాట్లాడండి.**





**ప్రశ్నలకు జవాబులు చెప్పండి**

- బొమ్మను చూడండి. మొదటి బొమ్మలో ఎవరెవరు ఉన్నారు? రెండవ బొమ్మలో ఎవరెవరు ఉన్నారు?
- మొదటి బొమ్మలో ఏం జరుగుతున్నది?
- రెండవ బొమ్మలో ఏం జరుగుతున్నది?




**విద్యార్థులకు సూచనలు**

- పాఠంలోని బొమ్మలు చూడండి.
- పాఠం చదువండి. అర్థంకాని పదాల కింద గీత గీయండి.
- గీత గీసిన పదాలకు అర్థాలను మీ మిత్రులనుగాని, ఉపాధ్యాయులనుగాని అడగండి. లేదా **'పదాలు-అర్థాలు'** అనే పట్టికలో చూసి తెలుసుకోండి.

SCERT TELANGANA

తెలవారింది. సూర్యుడు ఆకాశంలోకి వచ్చాడు. నిగనిగలాడుతున్నాడు. చిన్ని హనుమంతుడు చూసాడు. ఎర్రని పండు ఎంత బాగుందో! అనుకున్నాడు. నోరూరుతున్నది. తినాలనిపించింది. ఏదైనా అనుకొంటే హనుమంతుడు వదలడు. ఇంకేం, ఆకాశంలోకి రివ్వున ఎగిరాడు. సూర్యుని మింగబోయాడు. ఇంతలో రాహువు వచ్చి బెదిరించాడు. కాని హనుమంతునికి భయమంటే తెలియదు. రాహువునే మింగడానికి మీదికి ఉరికాడు. ఇప్పుడు రాహువు గజగజలాడాడు. భయంతో ఇంద్రునివద్దకు పరుగేపరుగు. ఇంద్రునికి విషయం చెప్పి గొల్లుమన్నాడు. ఇంద్రుడు హనుమంతుని పనిపట్టాలనుకున్నాడు. తన వాహనమైన




ఐరావతం మీద బయలుదేరాడు. ఐరావతం తెల్లని ఏనుగు. ఎంత ముద్దుగా ఉంటుందో! హనుమంతుడు చూసి దాని మీదకు ఉరికాడు. ఇంద్రునికి కోపం వచ్చింది. తన వజ్రాయుధంతో ఒక్క దెబ్బ వేసాడు.

SCERT TELANGANA

అంతే, హనుమంతుడు మూర్ఛపోయాడు. అతని తండ్రియైన వాయుదేవుడు చూసాడు. తట్టుకోలేకపోయాడు. కోపంతో గాలిని కదలకుండా ఆపేసాడు. ఇంకేముంది, లోకాలకు ఊపిరి ఆడడంలేదు. దేవతలు వచ్చారు. వాయుదేవుని ప్రార్థించారు. హనుమంతుని మూర్ఛ నుండి లేపారు. అతనికి ఎన్నో వరాలను ఇచ్చారు. వాయుదేవుడు శాంతించాడు.


హనుమంతుడు చదువుకోవడానికి సూర్యుని వద్దకు వెళ్ళాడు. చదువు చెప్పమని చేతులు జోడించాడు. కాని సూర్యుడు కుదరదు అన్నాడు వినయంగా. కారణం అడిగాడు హనుమంతుడు. "నేను ఉదయం నుండి సాయంత్రం వరకు ఆకాశంలో తిరుగుతూనే ఉంటాను. మరి నీవెలా చదువుకుంటావు?" అని అడిగాడు సూర్యుడు. వెంటనే హనుమంతుడు తూర్పుకొండపై ఒక కాలును పడమటి కొండపై మరొక కాలును పెట్టి నిలబడ్డాడు. "మీతోబాటు కదులుతూ చదువుకొంటాను" అన్నాడు వినయంగా. హనుమంతునికి చదువుపై ఉన్న ఆసక్తికి ఆనందించాడు సూర్యుడు. ఎన్నో విద్యలను నేర్పాడు.

సీతమ్మను వెదకడానికి సముద్రం దాటాల్సి వచ్చింది. అదికూడా వందలమైళ్ళు. వానరులెవ్వరూ ముందుకు రాలేదు. హనుమంతుడు సరేనన్నాడు. మహేంద్రపర్వతం ఎక్కాడు. "హుప్" అని ఆకాశానికి ఎగిరాడు. ఆయన బలానికి కొండ పిండి అయింది. సముద్రంపైన ఆకాశంలో బాణంలాగా పోతున్నాడు హనుమంతుడు. ఇంతలో నాగమాత 'సురస' ఎదురైంది. తనకు ఆహారంగా నోటిలోకి రమ్మన్నది. నోటిని పెంచింది. హనుమంతుడు ఆమె నోటికన్నా పెద్దగా పెరిగాడు. సురస నోటిని మరింత పెంచింది. హనుమంతుడు ఇంకా పెరిగాడు. సురస నోటిని ఇంకింత పెద్దగా పెంచింది. వెంటనే హనుమంతుడు



SCERT TELANGANA

బొటనవేలంత అయినాడు. చిటికెలో సురస నోటిలోకి వెళ్ళి బయటకు వచ్చాడు. "నీవు చెప్పినట్లు నీ నోటిలోకి వెళ్ళాను కదా! ఇక నన్ను వదులు" అని అన్నాడు. అబ్బో! ఎంత తెలివో కదా! సురస మెచ్చుకున్నది.



హనుమంతుడు లంకలో సీతమ్మను చూసాడు. రాక్షసుల బలం తెలుసుకోవాలనుకున్నాడు. అశోకవనాన్ని పాడుచేసాడు. రావణునికి కోపం వచ్చింది. హనుమంతుని తోకకు నిప్పుపెట్టమన్నాడు. రాక్షసులు ఎన్నో బట్టలను తెచ్చారు. వాటిని తోకకు చుట్టి నిప్పు పెట్టారు. వారు తోకను కాలిస్తే, ఆ తోకతో లంకను కాల్చాడు హనుమంతుడు.

రామ రావణ యుద్ధం జరుగుతున్నది. ఇంద్రజిత్తు వేసిన బాణానికి రామలక్ష్మణులు మూర్ఛపోయారు. ఎందరో వానరులు పడిపోయారు. వారు తేరుకోవాలంటే 'సంజీవని' కావాలి. అది హిమాలయ పర్వతం దగ్గరలో ఒక కొండపై ఉంది. అంతదూరం ఎవరు వెళతారు? కాని హనుమంతుడు క్షణాలలో వెళ్ళాడు. 'సంజీవని' ఉన్న పర్వతాన్ని పెకలించాడు. ఒక చేతిలో ఆ పర్వతాన్ని పట్టుకొని వచ్చాడు. ఎంత బలమో! ఆ గాలి తాకగానే అందరూ లేచారు.

హనుమంతుని గూర్చి ఇంకా ఎన్నో కథలున్నాయి. వాటిని తరువాత చెప్పుకుందాం. ఒక్క మాట చెప్పనా! రామాయణం అందమైన ముత్యాల దండ. అయితే మధ్యలో మెరిసే రత్నం హనుమంతుడు. అదీ ఆయన గొప్పదనం.

SCERT TELANGANA

# భాషాసామర్థ్యాల సాధన

## I వినడం-ఆలోచించి మాట్లాడడం

అ) పాఠంలో కథ ఎవరి గురించి ఉన్నది? ఏం ఉన్నదో చెప్పండి.

ఆ) మీకు ఆకాశంలో ఎగిరే శక్తి ఉంటే ఏం చేస్తారో చెప్పండి.

## II ధారాళంగా చదువడం - అర్థం చేసుకోవడం

అ) పాఠం చదువండి. కింది విషయాలు ఏఏ పేరాల్లో ఉన్నాయో గుర్తించండి. ఆ పేరా సంఖ్యను పట్టికలో రాయండి.

| విషయం | పేరా సంఖ్య |
|---|---|
| 1) రాహువు గురించి | |
| 2) సురస గురించి | |
| 3) సంజీవని గురించి | |
| 4) వాయుదేవుడి గురించి | |
| 5) హనుమంతుని చదువు గురించి | |

ఆ) పాఠం చదువండి. కింది వాక్యాలు తప్పు (×) ఒప్పు (✓) లను గుర్తించండి.

1) హనుమంతుడు మూర్ఛపోయాడు. ( )

2) ఐరావతం అంటే నల్లని ఏనుగు. ( )

3) సముద్రంపైన ఆకాశంలో బాణంలాగా పోతున్నాడు హనుమంతుడు. ( )

4) హనుమంతునికి విద్యలు నేర్పినది వాయుదేవుడు. ( )

5) హనుమంతుడు సంజీవని పర్వతాన్ని తెచ్చాడు. ( )

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

## III సొంతంగా రాయడం

### అ) కింది ప్రశ్నలకు జవాబులను రాయండి.

1) హనుమంతుడు విద్యనేర్చుకోవడానికి ఏం చేశాడు?

2) నాగమాత సురస విషయంలో హనుమంతుడు తన తెలివి / యుక్తిని ఎలా ప్రదర్శించాడో రాయండి.

3) హనుమంతుని గురించి సొంతమాటల్లో రాయండి.

## IV సృజనాత్మకత

### అ) కింది బొమ్మను చూసి కథను రాయండి.



## V పదజాలం

### అ) పాఠం ఆధారంగా కింది ఖాళీలను పూరించండి.

1) ఆకాశంలోకి రివ్వున ఎగిరినవాడు ______________.

2) ఇంద్రుని ఆయుధం ______________.

3) హనుమంతుడు ______________ నోటిలోకి వెళ్ళి బయటకు వచ్చాడు.

4) హనుమంతుడు ______________ వనాన్ని పాడుచేశాడు.

5) రాక్షసులు హనుమంతుని ______________ కు నిప్పుపెట్టారు.

SCERT TELANGANA

## ఆ) గీతగీసిన పదాలకు తగిన అర్థం వచ్చే పదాన్ని గుర్తించి, రాయండి.

1) హనుమంతునికి చదువుపై ఎంతో ఆసక్తి ఉంది. ( )

ఎ) శ్రద్ధ బి) కోపం సి) నిరాశ

2) శ్రీరామునికి వానరులు యుద్ధంలో సహాయం చేశారు. ( )

ఎ) మానవులు బి) దేవతలు సి) కోతులు

3) వాయుదేవుడు హనుమంతుని తండ్రి. వాయువు లేకుంటే బ్రతుకలేం. ( )

ఎ) నీరు బి) గాలి సి) ఆకాశం

4) నేను విజయం సాధించినందుకు అందరు మెచ్చుకున్నారు. ( )

ఎ) పొగిడారు బి) విసుగుచూపారు సి) కోప్పడ్డారు

5) లోకానికి సూర్యుడు వెలుగునిస్తాడు. ( )

ఎ) భూమి బి) ప్రపంచం సి) నీరు

## ఇ) కింది పొడుపు కథలలాంటి సూచనలతో మాటలగారడీ పదాలను రాయండి.

ఉదా: నరుడు కాని నరుడు – వానరుడు

1) దారం కాని దారం ______________

2) మామ కాని మామ ______________

3) మాట కాని మాట ______________

4) జనం కాని జనం ______________

5) వెల కాని వెల ______________

## ఈ) ఆధారాలతో పదాలను రాయండి.

1) దేవుడు ఇచ్చేది వ [ ]

2) చేపలు పట్టేది వ [ ]

3) దీనిని తింటాం వ [ ]

4) అడవి వ [ ]

5) వాన వ [ ]

6) బియ్యం దీని నుండి వస్తాయి వ [ ]

SCERT TELANGANA

## VI భాషను గురించి తెలుసుకుందాం

**అ) కింది వాక్యాలను పరిశీలించి సర్వనామాలను గుర్తించండి. గీత గీయండి.**

1) సరిత ముగ్గులు వేసింది. ఆమె రంగులు నింపింది.

2) జాన్ మిఠాయిలు తెచ్చాడు. అతడు అందరికి పంచాడు.

3) ఆవు గడ్డితిన్నది. అది పాలు ఇచ్చింది.

4) పక్షులు చెట్టుమీద ఉన్నాయి. అవి ఆకాశంలోకి ఎగిరాయి.

5) రమేశ్, సలీం, విలియం, శ్రీకాంత్, శ్రీను బజార్‌కు వెళ్ళారు. వాళ్ళు గాలిపటాలు కొన్నారు.

## VII ప్రాజెక్టుపని

**రామాయణంలోని హనుమంతుని కథ తెలుసుకున్నారు కదా! రామాయణం అంటేనే రాముని కథ. రాముని గురించి తెలుసుకొని చార్టుపై రాసి ప్రదర్శించండి.**

### నేనివి చేయగలనా?

| | | |
|---|---|---|
| 1) | హనుమంతుని గురించి సొంతమాటల్లో చెప్పగలను. | ఔను / కాదు |
| 2) | పాఠం చదివి పట్టికను, ఖాళీలను, పూరించగలను. తప్పొప్పులను గుర్తించగలను. | ఔను / కాదు |
| 3) | ఇచ్చిన ప్రశ్నలకు సరైన సమాధానాన్ని సొంతంగా రాయగలను. | ఔను / కాదు |
| 4) | చిత్రం గీసి, రంగులు వేసి 4 వాక్యాలు రాయగలను. | ఔను / కాదు |
| 5) | అర్థాలను గుర్తించగలను, ఆధారాలతో పదాలను రాయగలను. | ఔను / కాదు |
| 6) | సర్వనామ పదాలను గుర్తించగలను. | ఔను / కాదు |

### సూక్తి

బలం అనేది శారీరక పటుత్వం నుండి వచ్చేది కాదు.
అది అజేయమైన దృఢసంకల్పం నుండి ఉద్భవిస్తుంది.

– మహాత్మాగాంధీ

SCERT TELANGANA

**చదువు - ఆనందించు**



## కోడిపిల్ల


ఒక ఊరిలో , సోపతిగా ఉండేవి. అంటే లకు భయం ఉండేది కాదు. తోని బాగ ఆడుకొనేవి.

ఒకనాడు ఒకటి నుండి తప్పిపోయింది. అది భయంతో అటూ ఇటూ తిరుగుతున్నది. దానిని ఒక చూసింది. ను తినాలనుకున్నది. ఒంటరిగా ఉన్న ను పట్టుకోవాలని చాటున దాక్కున్నది. దగ్గరికి రాంగనే చాటు నుండి ముందుకు దుంకింది. వెనకనే కూడా ఉన్నది. ను చూడంగనే పారిపోయింది. ని వీపు మీద ఎక్కించుకొని ఇంటికి తీసుకువచ్చింది. , లు సంతోషించాయి.

SCERT TELANGANA

# 9. కోతి చదువు

కింది బొమ్మను చూడండి, మాట్లాడండి.



ప్రశ్నలకు జవాబులు చెప్పండి

- బొమ్మలో ఏమేం కనపడుతున్నాయో చెప్పండి.
- బొమ్మలో కనపడుతున్న వ్యక్తి గంగిరెద్దును ఏం చేయమంటున్నాడు?
- మనం చెప్పినట్టు చేసే జంతువులు ఏవి?



విద్యార్థులకు సూచనలు

- పాఠంలోని బొమ్మలు చూడండి.
- పాఠం చదువండి. అర్థంకాని పదాల కింద గీత గీయండి.
- గీత గీసిన పదాలకు అర్థాలను మీ మిత్రులనుగాని, ఉపాధ్యాయులనుగాని అడగండి. లేదా **'పదాలు-అర్థాలు'** అనే పట్టికలో చూసి తెలుసుకోండి.


SCERT TELANGANA

అనగనగా ఒక వూళ్ళో
ఉన్నాడొక పిల్లవాడు
ముద్దుచేసి తలిదండ్రులు
మురిపెంగా పెంచినారు

చదువంటే శ్రద్ధలేదు
గురువంటే లెక్కలేదు
ఎందుకు చదువని బడికి
ఎగనామం పెట్టినాడు

కన్నకొడుకు తీరుచూసి
తల్లి మనసు బాధపడెను
చదువు విలువ తెలియజెప్ప
ఉపాయాన్ని యోచించెను

కోతుల నాడించువాడు
ఒకరోజు వచ్చినాడు
మనిషి చేయగలుగు పనులు
కోతితో చేయించినాడు




SCERT TELANGANA

అంతట తల్లికి చక్కని
ఆలోచన తట్టింది
లోనికెళ్ళి పుస్తకాన్ని
తెచ్చి కోతికిచ్చింది

కోతి దాన్ని ఎగాదిగా
చూసి చించివేసింది
కిచకిచ మంటూ ఎగురుతు
కేరింతలు కొట్టింది

"ఇన్ని పనులు చేయు కోతి
చదువెందుకు చదవలేదు?"
కొడుకు ప్రశ్న విన్న తల్లి
కడకు ఇట్లు జవాబిచ్చె

"చదువుకుంటే అది కూడా
మనుషులంత గొప్పదే
మనిషికి పశువుకు తేడా
చదువంటా రందుకే!"

తల్లి మాట విన్న కొడుకు
తలవంచుకు నిలిచినాడు
చదువులోని గొప్పతనం
చక్కగ గ్రహియించినాడు!

– కె. రాజేశ్వర్‌రావు



SCERT TELANGANA

# భాషాసామర్థ్యాల సాధన

## I వినడం-ఆలోచించి మాట్లాడడం

అ) గేయం రాగయుక్తంగా పాడండి.

ఆ) మీరు కోతులను చూసే ఉంటారు కదా! కోతి చేసే పనులను చెప్పండి.

ఇ) మీరు చదువుకోవడానికి మీ అమ్మ ఏమేం చేస్తుందో చెప్పండి.

## II ధారాళంగా చదువడం - అర్థం చేసుకోవడం

**అ) గేయం చదువండి. కింది వాక్యాలు తప్పు (✗) ఒప్పు (✓) లను గుర్తించండి.**

1) తల్లికి చక్కని ఆలోచన తట్టింది. (    )

2) పిల్లవాడు చివరకు చదువు విలువ గ్రహించాడు. (    )

3) తల్లిదండ్రులు పిల్లవాడిని మురిపెంగాపెంచారు. (    )

4) మనిషికి పశువుకు తేడా లేదు. (    )

5) కోతి పుస్తకాన్ని దాచిపెట్టుకుంది. (    )

**ఆ) గేయం చదువండి. కింది ఖాళీలను పూరించండి.**

1) కన్నకొడుకు తీరుచూసి ____________ బాధపడింది.

2) చదువు ____________ తెలియజెప్పు.

3) ____________ పశువుకు తేడా చదువు అంటారు.

4) తల్లిదండ్రులు ____________ పెంచినారు.

5) కిచకిచమంటూ ఎగురుతు ____________ కొట్టింది.

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

### ఇ) కింది పేరా చదువండి. ఇచ్చిన ప్రశ్నలకు జవాబులను రాయండి.

ఆకలిగా ఉన్న ఒక తోడేలు తిండికోసం వెతుకుతూ ఉంది. ఊరి చివర ఒక ఇంట్లో చిన్న పిల్లవాడు ఏడుస్తూ ఉండటం, ముసలమ్మ వాణ్ణి బెదిరిస్తూ "నీ ఏడుపు మానకపోతే నిన్ను తోడేలుకు ఇచ్చేస్తాను" అంటున్న మాటలు తోడేలు చెవినపడ్డాయి. దానితో తోడేలుకు ఆశపుట్టింది. ఆపకుండా ఏడుస్తున్న పిల్లవాణ్ణి ఎలాగైనా తనకే ఇస్తుందనుకొని అక్కడే గోడ పక్కన రాత్రి దాకా నిలబడింది. మళ్ళీ ముసలమ్మ మాటలు "ఏడవకురా నాన్నా! నిన్నేమీ తోడేలుకు ఇవ్వనులేరా" అది వచ్చినా దాన్ని నా కర్రతో కొట్టి చంపేస్తా "ఊర్కో నాన్నా" అన్నది. వెంటనే తోడేలు భయంతో అక్కడి నుండి వెళ్ళిపోయింది.

1) తోడేలు దేనికోసం వెతుకుతున్నది?

______________________________

2) తోడేలుకు ఎందుకు ఆశపుట్టింది?

______________________________

3) ముసలమ్మ పిల్లవాణ్ణి ఏమని ఓదార్చింది?

______________________________

4) తోడేలు ఆకలి తీరిందా? లేదా?

______________________________

5) పై పేరాకు సరియైన పేరు పెట్టండి.

______________________________

## III సొంతంగా రాయడం

### అ) కింది ప్రశ్నలకు జవాబులను రాయండి.

1) చదువుకోవడంవల్ల కలిగే ప్రయోజనాలను తెలపండి.

2) మీ అమ్మానాన్నలు అంటే మీకు ఎందుకిష్టమో రాయండి.

3) కొడుకు చదువుకోసం తల్లి ఆలోచించిన ఉపాయాన్ని వివరించండి.

SCERT TELANGANA

## IV సృజనాత్మకత

### అ) కింది పేరా చదువండి.

ఒక అడవిలో ఒక నక్క ఉండేది. దానికి కొంగమాంసం తినాలని కోరిక. ఒక రోజున దానికి కొంగ కనబడ్డది. "కొంగ బావా, మా ఇంటికి రావా! నీకు చేపల పులుసుతో భోజనం పెడతా" అన్నది నక్క. నక్క మాటలను కొంగ నమ్మింది. నక్క ఇంటికి పోయింది. నక్క కొంగను పట్టుకొని తినబోయింది. తరువాత ఏం జరిగింది? కొంగ ఎట్లా తప్పించుకున్నది? ఊహించి రాయండి.

SCERT TELANGANA


## V పదజాలం

### అ) సూచనల ఆధారంగా గళ్ళు పూరించండి.

1) ముఖాన్ని చూసుకునే వస్తువు.
2) చేదుగా ఉండే కాయ.
3) రెండు కన్నా తక్కువది.
4) పులి విసిరేది.
5) ఇంద్ర ధనుస్సులోని రంగులు.

| | | | | |
|---|---|---|---|---|
| | | అ | | |
| | | ర | | |
| | | టి | | |
| | | పం | | |
| | | డు | | |

## ఆ) బడికి సంబంధించిన పదాలను రాయండి.




## ఇ) కింది పదాలతో సొంతవాక్యాలను రాయండి.

ఉదా : శ్రద్ధ = ఏ పని అయినా శ్రద్ధతో చేయాలి.

1) ఉపాయం = ______________________

2) కిచకిచ = ______________________

3) ఆలోచన = ______________________

4) కేరింతలు = ______________________

5) పనులు = ______________________

## VI భాషను గురించి తెలుసుకుందాం

### అ) కింది వాక్యాలలోని నామవాచక పదాల కింద గీత గీయండి.

1) గులాబీపువ్వు అందంగా ఉంటుంది.

2) అమీర్, డేనియల్, మాధవలు ఈత నేర్చుకున్నారు.

3) గోల్కొండ కోటలో ఎన్నో విశేషాలున్నాయి.

4) ఆదిలాబాద్ జిల్లాలో చాలా మంది మరాఠీ భాష మాట్లాడుతారు.

SCERT TELANGANA

ఆ) కింది పట్టికలోని సర్వనామ పదాలను చదువండి. ఖాళీలలో సరిపోయేచోట రాయండి.

| | | | | | |
|---|---|---|---|---|---|
| ఆమె | అవి | అది | ఆయన | వారు | అవి |

1) చీమలు శ్రమకు మారుపేరు ______________ ఒకదాని వెనుక ఒకటి వెళతాయి.

2) నన్నయ, తిక్కన, ఎర్రనలు భారతం రాశారు. ______________ కవిత్రయంగా పేరు పొందారు.

3) చిరుతపులి పరుగెత్తుతుంది. ______________ అడవిలో ఉంటుంది.

4) లలిత ముగ్గు చక్కగా వేస్తుంది. ______________ పాట బాగా పాడుతుంది.

5) పోతన గొప్పకవి. ______________ భాగవతం రాశాడు.

6) సింహం, పులి వంటివి క్రూర జంతువులు. ______________ అడవిలో ఉంటాయి.

ఇ) కింది గళ్ళలోని పదాలకు సరిపోయే క్రియాపదాన్ని గుర్తించండి. వాక్యాన్ని రాయండి.

✿ కింది వాక్యాలు చదువండి.

సీత పుస్తకం చదువుతున్నది.

రాము జామపండు తిన్నాడు.

జానకి కథలు రాస్తది.

ఈ వాక్యంలో గీత గీసిన పదాలు గమనించండి. ఆ పదాలు సీత, రాము, జానకి చేసే పనుల గురించి తెలియజేస్తున్నాయి. ఇలా పనిని తెలిపే పదాలను **"క్రియా పదాలు"** అంటారు.

కింది వాక్యాలను చదువండి. క్రియా పదాల కింద గీత గీయండి.

1) మామయ్య బొమ్మలు తెచ్చాడు.

2) రేవాంశ్ సైకిలు తొక్కుతున్నాడు.

3) శివ పుస్తకం చదువుతున్నాడు.

4) ప్రజ్ఞ పాట పాడుతున్నది.

5) వైదేహి బొమ్మలు గీస్తున్నది.

6) జయ, విజయలు మొక్కలకు నీళ్ళు పోస్తున్నారు.

SCERT TELANGANA

## VII ప్రాజెక్టుపని

**బాగా చదువుకొని ప్రయోజకులైన వారు ఎంతోమంది ఉన్నారు కదా! అలాంటి వారి గురించి తెలుసుకొని చార్టుపై రాసి ప్రదర్శించండి.**

### నేనివి చేయగలనా?

| | | |
|---|---|---|
| 1) | గేయాన్ని రాగయుక్తంగా పాడగలను. | ఔను / కాదు |
| 2) | గేయం ఆధారంగా వాక్యాలలో తప్పు, ఒప్పులను ఖాళీలను పూరించగలను. పేరా చదివి జవాబులు రాయగలను. | ఔను / కాదు |
| 3) | చదువు ప్రయోజనాన్ని సొంతమాటల్లో రాయగలను. | ఔను / కాదు |
| 4) | కథను ఊహించి పొడిగించగలను. | ఔను / కాదు |
| 5) | బడికి సంబంధించిన పదాలు రాయగలను. సూచనల ఆధారంగా గళ్ళలో సరైన పదాలు రాయగలను. | ఔను / కాదు |
| 6) | నామవాచక, సర్వనామ, క్రియా పదాలను గుర్తించగలను. | ఔను / కాదు |

SCERT TELANGANA

### మంచి మాట

**మనలో ఆవగింజంత**
**ఆత్మవిశ్వాసం ఉంటే చాలు.**
**విశ్వాన్నే జయించవచ్చు.**

# 10. నాకే రెక్కలు వస్తే

కింది బొమ్మను చూడండి, మాట్లాడండి.



**ప్రశ్నలకు జవాబులు చెప్పండి**

- పై బొమ్మలో ఏం కనిపిస్తుంది?
- చెట్లు అట్లా నడవడం జరిగితే ఏమౌతుంది?
- నడిచే చెట్టు మీకు ఎదురైతే మీరు ఏం మాట్లాడుతారు?



**విద్యార్థులకు సూచనలు**

- పాఠంలోని బొమ్మలు చూడండి.
- పాఠం చదువండి. అర్థంకాని పదాల కింద గీత గీయండి.
- గీత గీసిన పదాలకు అర్థాలను మీ మిత్రులనుగాని, ఉపాధ్యాయులనుగాని అడగండి. లేదా **'పదాలు-అర్థాలు'** అనే పట్టికలో చూసి తెలుసుకోండి.

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22



అనగనగా ఒక అందమైన ఊరు. ఆ ఊరి చివరలో ఒక అందమైన కొండ. కొండకు ఒకవైపు మైదానాలు, పంటపొలాలు. మరొకవైపు వాగులు, వంకలు. కొండపైన అక్కడక్కడ పచ్చటి చెట్లు, ఆ చెట్లపైన రకరకాల అందమైన పక్షులు. కొండ అంచున మేసే పశువులు. మైదానంలో ఆడుకొనే పిల్లలు. పొలాల్లో పనిచేసే రైతులు... మొదలైన వాటన్నిటితో ఆ కొండ చుట్టూ ఉండే పరిసరాలు ఎంతో ఆహ్లాదంగా, ఉల్లాసంగా ఉండేవి. వీటన్నిటినీ చూస్తూ కొండ ఎంతో సంతోషంగా, ఉత్సాహంగా ఉండేది.

ఒకరోజు కొండకు కల వచ్చింది. ఆ కలలో పక్షులన్నీ కలిసి ఆకాశంలో గుంపుగా ఎగురుతూ వెళ్ళడం చూసింది. "అబ్బా! ఎంత అందంగా ఎగురుతున్నాయి పక్షులు. అవి వాటి ఇష్టం వచ్చిన చోటుకి స్వేచ్ఛగా ఎగిరి వెళుతున్నాయి. నేను మాత్రం ఎప్పటికీ ఒకేచోట కదలక మెదలక పడి ఉండాలి." అని అనుకుంటూ బాధపడింది కొండ. అలా బాధపడుతూ దేవుని ప్రార్థించి "నాకూ రెక్కలు ఉంటే బాగుంటుంది" అని కోరుకుంది.

ఆశ్చర్యం...!!!

కొండకు రెక్కలు వచ్చేశాయి. కొండ ఆనందానికి అవధులులేవు. "ఆహా! నేను కూడా ఎగురుతా! ప్రపంచం చూసివస్తా!" అనుకుంటూ కొండ ఎగురసాగింది. ఒక అందమైన గుడిసెను చూసింది. "ఈ గుడిసెలోకి వెళ్ళి వారితో మాట్లాడుతా!" అనుకుని, కొండ గుడిసెపై వాలింది. అంతే!

"ధభేల్... ...!" అంటూ గుడిసె అప్పడం అయిపోయింది. అందరూ భయంతో పరుగులు తీసారు. కొండ కంగారుపడింది.

SCERT TELANGANA



అక్కడి నుంచి లేచి మరొకవైపుకు ఎగిరింది. దానికి ఒక చెరువు కనపడింది. ఆ చెరువులో కేరింతలుకొడుతూ, ఈత కొడుతూ ఆడుకొంటున్న పిల్లలను చూసింది. దానికి కూడా ఈత కొట్టాలనిపించింది. అమాంతం చెరువులో దిగింది. ఇంకేముంది? దాని బరువుకు చెరువుకట్ట తెగిపోయి నీరంతా ఊర్లోకి పారింది. పిల్లలంతా వెనక్కి తిరిగి చూడకుండా పరుగో పరుగు. "అయ్యో!" అనుకుంటూ కొండ అక్కడి నుంచి బయలుదేరింది.

అలా ఎగురుతూ పట్టణంవైపు దారితీసింది. పట్టణంలో రోడ్లు, బంగళాలు, వాహనాలను అబ్బురంగా చూస్తూ ఎగురసాగింది. అది చూసిన జనం అయోమయంతో అటూ ఇటూ పరుగులు పెట్టసాగారు. వాహనాలు నడిపేవారు కూడా కొండను చూసి భయపడి అడ్డదిడ్డంగా వెళ్ళడం మొదలుపెట్టారు.

దానితో రోడ్లమీద మొత్తం ట్రాఫిక్ జామ్ అయిపోయింది. ఇదంతా చూసిన ట్రాఫిక్ పోలీసులు "ఈ కొండ ఇక్కడికి ఎలా వచ్చింది? ఇది ఇక్కడ ఉండడం మంచిదికాదు. దీనిని పేల్చివేయాలి" అంటూ అధికారులకు ఫోన్‌చేసి కొండను పేల్చడానికి బాంబులు పంపమని అడిగారు.

అది విన్న కొండ, ప్రాణభయంతో పరుగోపరుగు. "నాకు రెక్కలు వచ్చి ఎగరడం ఎవ్వరికీ ఇష్టంలేదు." అనుకుంటూ, తిరిగి తన స్థానంలోకి వచ్చేసింది. "అబ్బ! ఇప్పుడు ఎంత ప్రశాంతంగా ఉంది. చుట్టూ చెట్లను, పొలాలను, పక్షులను, ఆకాశాన్ని చూసుకొంటూ ఉంటే ఎంత హాయిగా ఉందో! నాకు వద్దు బాబూ ఈ రెక్కలు" అనుకున్నది.



ఇంతలో కొండకు తెలివి వచ్చింది.

అమ్మయ్యా! ఇదంతా కలకదా! అనుకున్నది.

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

# భాషాసామర్థ్యాల సాధన

## I వినడం-ఆలోచించి మాట్లాడడం

అ) కొండ అలా రెక్కలు కావాలని కోరుకోవడం సరియైనదా? కాదా? ఎందుకు?

ఆ) మీకు అట్లా రెక్కలు వస్తే ఏం చేయాలను కొంటారు? ఏమేం చేస్తారు?

## II ధారాళంగా చదువడం - అర్థం చేసుకోవడం

**అ) కింది వాక్యాలను చదువండి. పాఠం ఆధారంగా అవి తప్పు (×) ఒప్పు (✓) లను గుర్తించండి.**

1) కొండ చుట్టూ ఉండే పరిసరాలు చాలా ఆహ్లాదంగా ఉండేవి. ( )

2) ఒకరోజు కొండ ఆకాశంలో ఎగిరే గాలిపటాలు చూసింది. ( )

3) గుడిసెను కూలగొట్టడానికే కొండ గుడిసెమీద వాలింది. ( )

4) పట్నంలోని బంగళాలను, వాహనాలను కొండ అబ్బురంగా చూసింది. ( )

5) తనను పేల్చివేస్తామని అన్న పోలీసులతో కొండ గొడవపడింది. ( )

**ఆ) కింది పేరా చదువండి. ప్రశ్నలకు జవాబులు రాయండి.**

ఒక దట్టమైన అడవి మధ్యలో ఒక అందమైన మామిడి చెట్టు ఉండేది. దానిమీద పక్షులూ, కోతులూ, చీమలూ, ఉడుతలూ... మొదలైనవి నివసిస్తూ ఉండేవి. వాటన్నిటితో చెట్టు స్నేహం చేసింది. అవన్నీ చెప్పే ముచ్చట్లు వినడం చెట్టుకు చాలా ఇష్టం. ఒక రోజు చెట్టు మీరు ఎక్కడి నుంచి వస్తున్నారని పక్షులను అడిగింది. "ఆహారం కోసం గింజలు, గూడు కట్టుకోవడం కోసం పుల్లలు ఏరుకొని వస్తున్నాం" అని చెప్పాయి పక్షులు. అలాగే కోతులను కూడా అడిగింది చెట్టు. ఒక కోతి "నేను గుడి దగ్గరకు వెళ్ళి కొబ్బరి ముక్కలు అరటిపండ్లు తెచ్చుకున్నా" అని చెప్పగా, మరొక కోతి "నేను తోటకు వెళ్ళి జామకాయలు తెచ్చుకున్నా" అని చెప్పింది. అలాగే చీమలు "ఆహారం తెచ్చుకొన్నాం" అని, ఉడుతలు "ఉసిరికాయలు తెంపి వస్తున్నాం!" అని చెప్పాయి. ఇవన్నీ విన్న చెట్టు నిట్టూర్చి "వీరందరూ బయటకి వెళ్ళి వస్తారు. నేను మాత్రం ఎక్కడికీ వెళ్ళలేను!" అనుకున్నది.

SCERT TELANGANA

1) చెట్టు మీద ఏమేం నివసించేవి?

______________________________

2) పక్షులు దేనికోసం బయటికి వెళ్ళాయి?

______________________________

3) కోతులు బయటకు వెళ్ళి ఏమేం చేసి వచ్చాయి?

______________________________

4) చెట్లవల్ల ఏమేం ఉపయోగాలు ఉంటాయి?

______________________________

5) అన్నీ చెప్పిన విషయాలు విన్నాక చెట్టు ఏమనుకుంది?

______________________________

## III సొంతంగా రాయడం

**అ) కింది ప్రశ్నలకు జవాబులను రాయండి.**

1) కొండకు రెక్కలు వచ్చి ఎగురడంవల్ల ఏం జరిగింది?

2) మీరు కొండలాగా కదలకుండ ఒకే చోట ఉంటే ఎలా ఉంటుందో రాయండి.

## IV సృజనాత్మకత

**అ) కొండ గుడిసెమీద వాలగానే గుడిసె కూలిపోయింది కదా! అలా కాకుండా ఉంటే, కొండ గుడిసెలోని వారితో ఏం మాట్లాడి ఉండేదో సంభాషణ రాయండి.**

కొండ : బాగున్నారా బాబూ?!

గుడిసె యజమాని : అయ్య బాబోయ్! నువ్వేంటి ఇలా వచ్చావ్!

కొండ : నాకు ఊరు చూడాలనిపించి ఇలా వచ్చాను.

గుడిసె యజమాని : ______________________________

కొండ : ______________________________

గుడిసె యజమాని : ______________________________

కొండ : ______________________________

గుడిసె యజమాని : ______________________________

SCERT TELANGANA

## V పదజాలం

### అ) కింది వాక్యాలలో గీతగీసిన పదాలకు అర్థాలు రాయండి.

1) వినయ్ విమానంలో నుండి భూమి మీద ఉన్న వాటిని చూస్తూ ఎంతో అబ్బురపడ్డాడు. (                    )

2) రమ్య తరగతిలోకి రావడం ఆలస్యం అయ్యేసరికి తన స్థానంలో కీర్తి కూర్చున్నది. (                    )

3) మధ్యాహ్నం భోజనం తరువాత బడిలో పిల్లలు స్వేచ్ఛగా ఆడుకొంటారు. (                    )

4) శ్రవణ్‌కు దెబ్బతగిలితే వాళ్ళ అక్క కంగారుపడి గాయాన్ని బట్టతో తుడిచింది. అది శ్రవణ్‌కు ఇంకా ఎక్కువ బాధ కలిగించింది. (                    )

5) ఉపాధ్యాయులు విహారయాత్రకు వెళదామని చెప్పినప్పటి నుండి పిల్లలందరూ ఉత్సాహంగా ఆ రోజు కోసం ఎదురు చూడసాగారు. (                    )

### ఆ) కింది పదాలకు వచనాలు మార్చి రాయండి.

| | ఏకవచనం | | బహువచనం |
|---|---|---|---|
| 1) | చెట్టు | – | ____________ |
| 2) | పక్షి | – | ____________ |
| 3) | పొలం | – | ____________ |
| 4) | రోడ్డు | – | ____________ |
| 5) | అవధి | – | ____________ |
| 6) | వాహనం | – | ____________ |
| 7) | అప్పడం | – | ____________ |
| 8) | మైదానం | – | ____________ |

SCERT TELANGANA

ఇ) కింది గళ్ళ నుడికట్టులో పాఠంలోని కొన్ని పదాలు ఉన్నాయి. వాటిని వెతికి రాయండి.

| | | | | |
|---|---|---|---|---|
| వా | గు | లు | క్షు | ప |
| అం | డి | క | సి | రి |
| చు | సె | వం | పొ | స |
| న | రి | ఎ | లా | రా |
| మై | దా | నా | లు | లు |

1) ____________ 6) ____________

2) ____________ 7) ____________

3) ____________ 8) ____________

4) ____________ 9) ____________

5) ____________ 10) ____________

## VI భాషను గురించి తెలుసుకుందాం

అ) కింది వాక్యాలలో గీత గీసిన పదాలు ఏ భాషాభాగానికి చెందినవో రాయండి.

1) పక్షులన్నీ ఆకాశంలో ఎగురుతున్నాయి. (          )

2) అది ఒక అందమైన ఊరు. (          )

3) శ్రీదేవికి గులాబీలంటే చాలా ఇష్టం. (          )

4) మన రాష్ట్ర రాజధాని హైదరాబాదు. (          )

5) కొండను చూసి అందరూ భయంతో పరిగెత్తారు. (          )

ఆ) కింది పేరా చదువండి. అందులోని నామవాచకం, సర్వనామం, క్రియాపదాలను పట్టికలో రాయండి.

రాము తన మిత్రుడు రహీం ఇంటికి వెళ్ళాడు. అక్కడ అతను బాతును, కోడిని చూశాడు. ఇవే కాక వాళ్ళ ఇంట్లో కుందేలును, తాబేలును, పావురాన్ని కూడా పెంచుకుంటున్నారు. రహీం తాబేలును రాముకు ఇచ్చాడు. ఇంతలో రాము చెల్లి అఖిల వచ్చింది. ఆమె కుందేలుతో ఆడుకొంది. వాళ్ళు అందరూ అమ్మ ఇచ్చిన జామకాయ ముక్కలు తిన్నారు.

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

| నామవాచకం | సర్వనామం | క్రియ |
|---|---|---|
| | | |
| | | |
| | | |
| | | |
| | | |
| | | |

## VII ప్రాజెక్టుపని

ఏదైనా ఒక అద్భుత / జానపద కథను సేకరించి రాయండి. ప్రదర్శించండి.

### నేనివి చేయగలనా?

| | | |
|---|---|---|
| 1) | నాకే రెక్కలు వస్తే ఏం చేయగలనో చెప్పగలను. | ఔను / కాదు |
| 2) | పేరా చదివి ప్రశ్నలకు జవాబులు రాయగలను. | ఔను / కాదు |
| 3) | నేను కొండలాగ కదలకుండా ఒకే చోట ఉంటే ఎలా ఉంటుందో రాయగలను. | ఔను / కాదు |
| 4) | పదాలకు అర్థాలు రాయగలను, వచనాలు రాయగలను. | ఔను / కాదు |
| 5) | కొండకు, గుడిసె యజమానికి మధ్య జరిగిన సంభాషణ రాయగలను. | ఔను / కాదు |
| 6) | నామవాచక, సర్వనామ, క్రియా పదాలను గుర్తించగలను. | ఔను / కాదు |

### మంచి మాట

తనకు మాలిన ధర్మం పనికిరాదు.

SCERT TELANGANA

# పదాలు - అర్థాలు

**అ**

అంగుళం = బొటనవేలంత

అంచు = గట్టు, చివర, కొన

అంతర్వాహిని = పైకి కనపడకుండా ప్రవహించడం

అబ్బురం = ఆశ్చర్యం

అయోమయం = ఏమీ అర్థముకాని పరిస్థితి

అమాయకుడు = వెర్రిబాగులవాడు

అవధి = పొలిమేర, హద్దు

**ఆ**

ఆసక్తి = ఆపేక్ష, శ్రద్ధ

ఆస్థానం = రాజసభ

ఆది = మొదటి

ఆనందం = సంతోషం

ఆలయం = గుడి

ఆహ్లాదం = సంతోషం, ఉల్లాసం

**ఉ**

ఉత్త = వట్టి, శూన్యం

ఉత్సాహం = కోరిక, ఆత్రం, ప్రయత్నం

ఉల్లాసం = ఆనందం

ఉపాయం = యోచన, ఆలోచన

ఉరుకు = పరుగెత్తు

ఊపిరి = గాలి, ప్రాణం

**ఎ**

ఎగాదిగా = కింది నుండి మీదికి

ఎగనామం = ఎగ్గొట్టడం

**ఒ**

ఒనరగ = ఒప్పునట్లుగ, చక్కగా

**క**

కంగారు = ఆందోళన, ఎటూపాలుపోని తనం

కడకు = చివరికి

కనకం = బంగారం

కలిమి = సంపద

కాంతి = వెలుగు, ప్రకాశం

కాలం = సమయం

కొలువు = సభ, ఉద్యోగం

**ఖ**

ఖలుడు = మూర్ఖుడు, నీచుడు

**గ**

గద్దించు = అదిలించు భయపెట్టు, జడిపించు

SCERT TELANGANA

గబుక్కున = వెంటనే

గుణం = స్వభావం, శీలం, ప్రవర్తన

గురువు = ఉపాధ్యాయుడు

గొప్పది = విలువగలది

గొల్లుమనడం = దుఃఖించడం, ఏడవడం

గౌరవం = గొప్పతనం

గ్రహించు = తెలుసుకొను

**ఘ**

ఘనము = గొప్ప

**చ**

చక్కగ = మంచిగా

చతురులు = నిపుణులు, తెలివైనవారు

చరిత్ర = పూర్వగాథ

**జ**

జాతి = కులం, స్థాయి

జాడ = విధం

జిడ్డు = మురికి, మలినం

**త**

తిండి = ఆహారం

త్రిలింగాలు = మూడులింగాలు

**ద**

దొరలు = ధనవంతులు, సంపన్నులు

**ధ**

ధనం = డబ్బు

**న**

నవ = కొత్త, నూతన

నిర్మాత = చేసేవాడు, సృష్టించేవాడు

నీతి = న్యాయమైనది

నేత = నాయకుడు, ప్రభువు

నేరుగా = సూటిగా, చక్కగా

**ప**

పచ్చదనం = ఆకుపచ్చని

పట్టం = రాజ్యాభిషేకం

పాపలు = పిల్లలు

ప్రపంచం = లోకం

ప్రశాంతం = శాంతం

ప్రసిద్ధమైన = పేరుగాంచిన

**ఫ**

ఫణి = పాము

**బ**

బాలలు = పిల్లలు

బెంగ = దిగులు, దుఃఖము

**భ**

భ్రాతృజనం = అన్నదమ్ములు, అక్కచెల్లెళ్ళు

SCERT TELANGANA

## మ

మందలించడం = హెచ్చరించడం, చివాట్లుపెట్టడం, పరామర్శించడం

మమత = ప్రేమ, అభిమానం

మార్గము = దారి, బాట

ముక్తి = దైవసన్నిధికి చేరుకోవడం

మురిపెం = గారాబంచేయు

మేటితనం = గొప్పదనం, అధికతరం

మైదానం = విశాలమైన పచ్చిక బయలు భూమి

మైలు = అరకోసు, 8 ఫర్లాంగులు

## ర

రివ్వున = వేగంగా, శీఘ్రంగా

రైతు = వ్యవసాయము చేయువాడు

## ల

లోకం = జగం, ప్రపంచం

## వ

వనం = అడవి, తోట

వర్ధనం = అభివృద్ధి

వాగు = సెలయేరు, కాలువ

వానరులు = కోతులు

వూరు = గ్రామం

వికటకవి = హాస్యగాడు

వినయం = నమ్రత, విధేయత, అణకువ

విశ్వం = ప్రపంచం

విశ్వాసం = నమ్మకం

విశేషాలు = గొప్పవిషయాలు, ప్రత్యేక సంగతులు

వృశ్చికము = తేలు

## శ

శాంతి = ఓపిక, సహనం

శుభం = మేలుకలుగడం

శునకం = కుక్క

శుభలగ్నం = మంచి ముహూర్తం

శ్రద్ధ = పట్టింపు

శ్రేష్ఠమైన = మంచిది

## స

సంగమించు = కలుసుకొను

సంస్కృతి = జీవన విధానం

సంతోషం = ఆనందం, ఆహ్లాదం

సంబురం = ఆనందం, సంతోషం

సమత = సమానమైన

సమీపం = దగ్గర

సహజమైన = ప్రకృతికనుగుణమైనది, పుట్టుకతో వచ్చినది

సాదుకొను = పెంచుకొను

సాము = వ్యాయామం

సాయం = సహాయం

స్థానం = చోటు, ఉనికి

స్వేచ్ఛ = ఇష్టం ఉన్నట్లుగా, స్వతంత్రత

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22